వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 05, సెప్టెంబర్, 2022 16 పేజీలు

## మోసకారి అవినీతి టీఆర్ఎస్‌ను సాగనంపాలి


కేంద్ర మంత్రి బిఎల్ వర్మ

# పత్తిపాక క్వారీలో భారీ పేలుళ్లు


2 లో..

**శాయంపేట, సెప్టెంబరు4, ప్రభాతవార్త:**

స్టోన్ క్రషర్‌ల కోసం బండరాళ్లను తీసే క్వారీలో భారీ పేలుళ్లు భూకంపాన్ని తలపిస్తున్నాయి. పేలుళ్ల దాటికి తట్టుకోలేక చిన్నపిల్లలు భయాందోళనకు గురవుతున్నారు. భారీ శబ్దాలకు ఇండ్లు కంపిస్తుండడంతో పిల్లలే కాదు పెద్దలు సైతం బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. క్రషర్ దుమ్ముతో పంట దిగుబడి తగ్గిపోతుంది, నీటివనరులు దెబ్బతింటున్నాయి. అంతేకాకుండా స్టోన్‌క్రషర్‌లలో నిర్వహించే బోర్‌బ్లాస్టింగ్ పొల్యూషన్ మూలంగా ఏర్పడే దుర్గంధం భరించలేక పోతున్నామని, పిండిలా కురుస్తున్న దుమ్ముతో ఇంట్లోసైతం మాస్క్ ధరించాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు..!!
- పేలుళ్ల దాటికి తట్టుకోలేక ప్రజల భయాందోళనలు
- క్రషర్ దుమ్ముతో తగ్గిపోతున్న పంటదిగుబడులు
- దెబ్బతింటున్న నీటి వనరులు

## బాసర తరహాలో బమ్మెరలో అక్షరాభ్యాస మందిరం నిర్మిస్తాం

- ఏడాదిలోగా ఈప్రాంత రూపురేఖలు మారుస్తా
- తెలంగాణ వచ్చాకే మన కవులకు,కళాకారులకు గుర్తింపు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**

బాసర తరహాలోనే బమ్మెరలో అక్షరాభ్యాస మందిరం నిర్మిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని బమ్మెరగ్రామంలో సహజ కవి, బమ్మెర పోతన జయంతి ఉత్సవాలు బమ్మెర పోతన ఉత్సవకమిటీ ఆద్వర్యంలో కోలాటాలు భజనలు, కీర్తనలు, కవులు, రచయితలు, అష్టావధానం కవిసమ్మేళనం కార్యక్రమాలతో మారుమోగింది. ఈ ఉత్సవాల్లో రాష్ట్రపంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జడ్పీచైర్మన్ సంపత్‌రెడి ్డ హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలోని పోతన మందిరాన్ని సందర్శించారు. పోతన చిత్రపటానికి పూలుచల్లి పుష్పాంజలి ఘటించారు. అదే ఆవరణలో గల శ్రీసీతాసమేత శ్రీరామచంద్ర ఆలయంలో పూజలు చేశారు. అనంతరం జరిగిన సమావేశానికి సర్పంచ్ జలగం నాగభూషణం అధ్యక్షతన జరగగా మంత్రి హాజరై మాట్లాడుతూ బమ్మెర పోతన మనవాడు కావడం మన అదృష్టం అని ఆయన నడిచిన ఈ నేలలో మనమంతా జన్మించడం మన పూర్వజన్మ సుకృతమని అన్నారు. ప్రత్యేకించి పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన వాడు కావడం గర్వకారణంగా

2వపేజీలో...

# ఇరువర్గాల మధ్య కత్తుల దాడి




2 లో..

# రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తిరుపతిరావు




2 లో..

# పత్తిపాక క్వారీలో భారీ పేలుళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి..)**

గాలి కలుషితంగా మారడంవల్ల అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. బోర్‌బ్లాస్టింగ్‌లు జరుపుతున్న యాజమాన్యాల తీరుపై పత్తిపాక ప్రజలు అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా ఆ ఫిర్యాదులు చెత్తబుట్టల్లోకి చేరుతున్నాయే తప్ప వారిసమస్యకు మాత్రం పరిష్కారం కానరావడం లేదు. ఎవరైనా క్రషర్ యాజమాన్యాలకు ఎదురు తిరిగితే తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. క్రషర్ నిర్వహణ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా బోర్ బ్లాస్టింగ్‌లు చేపట్టడంతోపాటు అక్రమంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నప్పటికీ ఎదురులేకుండా పోతుంది. అందుకు ఉదాహరణగా ఓ స్టోన్‌క్రషర్ యాజమాన్యం అసైన్డ్ భూమి 573 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని సుమారు 9ఎకరాలు కబ్జా చేయడంతోపాటు పక్కనే ఉన్న చెరువుశిఖంలో ఇష్టారాజ్యంగా డస్ట్, కంకర నిల్వలు చేస్తుండడంతో చెరువు పూడుకపోవడంతోపాటు మత్స్యకారుల జీవనాధారమైన చేపపిల్లలు చనిపోతున్నాయి. దీంతో మత్స్యకారులు జీవనోపాధి దెబ్బతింటోంది. అంతేగాకుండా పత్తిపాక నుంచి నీరుకుళ్ల క్రాస్‌రోడ్డుకు వెళ్లే రహదారిని ఆక్రమించి రహదారిపైనే క్రషర్‌ను నిర్మించడం చూస్తుంటే వీరి కబ్జా లీలలు ఏస్థాయిలో ఉన్నాయో ఇట్టే అర్థమవుతుంది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఎందుకు కళ్లు మూసుకుంటున్నారు..? ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్‌స్థాయిలో గ్రామస్థులు అనేక ఫిర్యాదులు చేసినా ఎందుకు పరిష్కారం చూపించలేకపోతున్నారు..? అనే ప్రశ్నలు గ్రామ ప్రజల నుంచి ఎదురవుతున్నాయి. ఈసందర్భంగా వార్తపత్రిక జరిపిన పరిశీలనలో కనీసం తమ వాయిస్‌ని వినిపించడానికి సైతం భయపడుతున్నారు అంటే క్రషర్ యజమాన్యాల ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతున్నాయి.





### బాసర తరహాలో బమ్మెరలో
# అక్షరాభ్యాస మందిరం నిర్మిస్తాం

మొదటి పేజీ తరువాయి..

ఉందని, ఆదికవి పాల్కురికి సోమనాథుడి జన్మస్థలం బమ్మెర పోతన కూడా బమ్మెర జన్మస్థలం వాల్మీకి మహర్షి తపస్సు చేసిన నేల వల్మిడి ఈ పక్కనే ఉండటం తెలుగు కవిత్వంలో ఇంత గొప్ప కవులు, పండితులు ఇద్దరు ఇక్కడివారే కావడం ఈనేల చేసుకున్న పుణ్యమని అన్నారు. బమ్మెర పోనత గొప్ప కవి, ప్రజాకవి సహజకవి అని కొనియాడారు. ఎంతోగొప్ప ఆత్మగౌరవం, ఆత్మాభిమానం ఉన్న కవి పోతన ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో జరిగిన సమయంలో ఆ ప్రాంగణానికి బమ్మెర పోతన పేరు పెట్టి గౌరవించుకున్నామన్నారు. ఈప్రాంతాన్ని పాలకుర్తి–బమ్మెర–వల్మిడి కారిడార్‌గా సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పాలకుర్తిలో సోమేశ్వర స్మారక స్థూపం, కళ్యాణమండపం, గుట్టపైన గిరిప్రదక్షిణ, విద్యుదీకరణ, నీటివసతి, ఆలయ ఆధునీకరణ పనులను చేపట్టడం జరిగిందని, వల్మిడిలో దేవాలయ ప్రధాన ఆలయం ఆధునీకరణ, పాకశాల, రోడ్డుపనులను చేపట్టామని గతంలో సీఎం కేసీఆర్ ఈప్రాంతాన్ని సందర్శించి నిధులు కేటాయించారని అన్నారు. బమ్మెర, పాలకుర్తి, వల్మిడి ప్రాంత కీర్తిని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందన్నారు. విద్యావంతులు, ఈ ప్రాంత ప్రముఖులు ఈ విధంగా బమ్మెరలో పోతన ఉత్సవాలు నిర్వహించడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ సలహాదారు పాండురంగారావు, ఆర్కిటెక్ పాపారావు జయంతి ఉత్సవ కమిటీ బాధ్యుడు రిటైర్డ్ కల్నల్ డాక్టర్ భిక్షపతి, ఎంపీపీనల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, జయంతి ఉత్సవ కమిటీ బాధ్యులు రాపాక సత్యనారాయణ, బత్తిని సురేష్, శారద, శంకరయ్య, బత్తినిగోపాల్, మాచర్ల ఎల్లయ్య, మంద ఎల్లయ్య, సత్యనారాయణరావు, గోపి సోమసత్యం, ఎం.యాకయ్య, బి.కుమార్, వెంకటచారి, సుధాకర్, రవికుమార్, చత్రునాయక్, సాహితీవేత్తలు,కవులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తిరుపతిరావు

**వాజేడు, ప్రభాతవార్త :**

వాజేడు మండల పరిధిలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. చింతూరు గ్రామానికి చెందిన తోటపల్లి రమేష్ (40), అతని సతీమణి స్వరూప (38) ద్విచక్ర వాహనంపై ప్రగళ్ళపల్లిలోని చర్చికి వెళ్తుండగా సుందరయ్య కాలనీ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న టిఎస్ 15యుబీ 3208 అనే నెంబర్ గల లారీ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి దిచక్రవాహాన్ని ఢీ కొంది. దీంతో ద్విచక్రవాహనంపై గల భార్యభర్తలు అక్కడిక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎస్సై తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలకు పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మృతుని బావమరిది లింగోలు రమేష్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన దాసిర మధుకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# మోసకారి అవినీతి టీఆర్ఎస్‌ను సాగనంపాలి

**ప్రభాతవార్తప్రతినిది, మహబూబాబాద్**

రాష్ట్రంలో టీఅర్ఎస్ అవినీతి పాలన సాగిస్తోందని, అటువంటి కేసీఆర్ సర్కార్‌ను తక్షణమే సాగనంపాలని కేంద్ర మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను తుంగలో తొక్కిందన్నారు. దళితులకు 3ఎకరాలు ఇస్తానని, నిరుద్యోగులకు 3వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపాలని బిఎల్ వర్మ ప్రజలను కోరారు. బీజేపీ ఖమ్మం,వరంగల్ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌గా తనను నియమించిందని ఈ మూడు చోట్ల బిజెపి యంపిలు గెలిచే బాధ్యతను తనకు అప్పగించిందని అందులో భాగంగానే ఖమ్మంలో పర్యటనను ముగించుకుని అదివారం మహబూబాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. అదివారం జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడారు. గతంలో అంటే 2014ముందు కాంగ్రెస్‌పాలన ఉండేదని ఆ పాలన అవినీతిమయంగా ఉండేదని, 4 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని తెలిపారు. కానీ 2014తర్వాత మోడి నాయకత్వంలో వచ్చిన పాలనలోఅవినీతికి చోటులేకుండా పాలనసాగుతున్నదన్నారు.గతంలో రాజీవ్ గాందీయే స్వయంగా ప్రభుత్వ సొమ్ము ఒక రూపాయి పంపితే అందులో 85శాతం అవినీతియే జరుతుందని చెప్పాడని కానీ మోడిపాలనలో 100రూపాయలు కేటాయిస్తే అవి మొత్తం ప్రజల చెంతకు చేరే విధంగా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. జనదన్ బ్యాంకు ఖాతాలు తెరవాలి,పేదలను కోరినప్పుడు జోక్‌చేశారని అనుమానాలు వ్యక్తం చేశారని కాని కోట్లాదిమంది జనదన్ ఖాతాలు తెరిచారని గుర్తుచేశారు. అవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇండ్లు కట్టించి విద్యుత్, తాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో మాత్రం టిఅర్ఎస్ ప్రభుత్వం ఆ పథకాన్ని పక్కకు నెట్టి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి పేదలకు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చెయ్యకపోవడం వల్ల అనేకమంది పేదలు నిలువనీడలేక ఉన్నారన్నారు. అందుకు టీఅర్ఎస్ ప్రభుత్వమే కారణమని అరోపించారు. కోవిడ్ ఒక సవాల్‌గా మారిన సమయంలో కూడా దేశంలోని 130 కోట్లమందిప్రజలకు ఉచితంగా వ్యాక్సినేషన్ చేయించి ప్రజలను మోడి కాపాడాడని తెలిపారు. ఫుడ్‌సబ్సీడికూడా ఇచ్చిందన్నారు.అదేవిదంగా పేదలు అనారోగ్యానికి గురైన సమయంలో డబ్బులు లేక ఇబ్బంది పడకుండా ఉండేందుకుఅయూస్‌మాన్ యోజన పథకం ప్రజలఅరోగ్యంకోసం 5లక్షలవరకు ప్రభుత్వమే భరించే ఈ పథకంను అమలు చెయ్యకపోవడంతో అనేకమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి మంచి పథకాన్ని అడ్డుకుని తెలంగాణ ప్రజలకు ఈ ప్రభుత్వం శత్రువుగా మారిందని అందుకే ఈ ప్రభుత్వం పోవాల్సిందేనని పేర్కొన్నారు.ఖమ్మంలో టిఅర్ఎస్ ముఖ్యనాయకుడిని స్వాతంత్ర్య దినోత్సంనాడు దారుణంగా చంపారని తమ పార్టీకి చెందిన కార్యకర్తనే రక్షించుకోలేని వారు ప్రజలను ఏమి కాపాడుతారని ప్రశ్నించారు అప్రాంతంలోని ప్రజలు బిజెపిలో చేరడాని సిద్దంగా ఉన్నారని తెలిపారు.ఉత్తరప్రదేశ్‌లో సామాజ్‌వాదిపార్టీ కుటంబపాలన గుండాపాలను అంతమొందించి బిజెపిపాలన వచ్చింది రెండోసారి కూడా ప్రజలు టూబైతర్డుమెజార్టీతో మరల బిజెపినే అదరించారని అట్లనే తెలంగాణాలో కూడా కుటంబపాలన అవినీతి పాలనను పారదోలి బిజెపిని అదరించి రాష్ట్రం ప్రజాపాలను ఏర్పాటు చెయ్యాలని అందుకు ప్రజలు బిజెపికి పట్టంకట్టాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు రేవూరిప్రకాష్‌రెడ్డి, రాజవర్దన్ రెడ్డి, పోరికజగన్‌నాయక్, యాపసీతయ్య, రాకేష్‌రెడ్డి, కుంజసత్యవతి, కొండేటిశ్రీదర్, కట్టాసుదాకర్‌రెడ్డి,ఎడ్లఅశోక్ రెడ్డి, చీకటి మహేష్, గుగులోత్‌లక్ష్మణ్, సీతారామరాజు తదితరులు ఉన్నారు.

### ఇరువర్గాల మధ్య
# కత్తులతో దాడి

**వరంగల్ క్రైమ్ ఆగష్టు4 ప్రభాతవార్త:**

మిల్స్‌కాలని పోలీస్ స్టేషన్ పరిదిలోని కరీమాబాద్ ఉర్సుదొడ్రాయి ప్రాంతంకు చెందిన రెండు వర్గాల మధ్య కత్తులు, వేటకొడవల్లతో దాడులు జరిగాయి. ఈ దాడిలో ఒక బైక్, కారు ధ్వంశం కాగా ఇరువర్గాల వారికి గాయాలు అయ్యాయి. ఈ ఘటనకు సంబందించి మిల్స్‌కాలని ఇన్స్‌పెక్టర్ ముస్కశ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ కరీమాబాద్‌కు చెందిన బత్తిని అఖిల్, బత్తిలి నిఖిల్ బత్తిని రాజారాం, మహెందర్, హరిల మధ్య గొడవలు జరిగాంయని బాదితులు ఎంజఅఎంలో చికిత్స పొందుతున్నారు. మహెందర్ దగ్గర అఖిల్ గతంలో పనిచేసి బందుచేచడంతో మనస్పర్థలు ఏర్పడ్డాయి. అందులో బాగంగానే గోడవలు జరిగుంటాాయన్న కోనంలో విచాకణ చేస్తున్నామని, వీరిపై వేర్వేరు కేసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

# దళితులకు 300యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి

*గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:*
డిల్లీ రాష్ట్రప్రభుత్వం దళితులకు 300 యూనిట్లు వరకు ఉచితంగా అందిస్తున్న తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడ విధానాన్ని అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్రప్రధాన కార్య దర్శి టి.స్కైలాబ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టి కార్యా లయంలో యనమల కిరణ్‌కుమార్ అద్యక్షతన ఏర్పాటు చేసి జిల్లా కమిటి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌కు 16.2శాతం చెల్లించడం జరుగుతుందన్నారు. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 200యూనిట్ల వరకు ఉచితంగా అందించడం జరుగుతుందని, కాని రాష్ట్రంలో మాత్రం జీఓ342 ప్రకారం 101



యూనిట్లు వరకు కొన్ని చోట్లనే అమలు జరుగుతుందని రాష్ట్రంలో అన్ని చోట్ల 300యూనిట్ల వరకు కరెంట్‌ను ఉచితంగా అందించి ఆర్ధికఅభివృద్ది కృషి చేయాలన్నారు. ఉచిత కరెంట్ అమలు కోసం కెవిపిఎస్ ఆద్వర్యంలో దశలవారిగా పోరాటాలు ఉధృతం చేస్తామని, ఈభాగంలో సంతకాల సేకరణ, రౌండ్‌టేబుల్ సమావేశ్యాలు, కలెక్టర్లకు, విద్యుత్ అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా ఎస్సి హస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, లేని చోట్ల స్వంత భవనాలను నిర్మా చాలని, ఎస్ఎంహెచ్ హస్టల్ విద్యార్థుల సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమ్మూర్తి, జిల్లా నాయకులు లచ్చయ్య, సిహెచ్ ఎల్లయ్య, దర్గయ్య, సైదులు, వెంకటరాములు, మండల నాయకులు వీరస్వామి, తదితరులున్నారు.

# చిరస్మరణీయుడు చిన్నవెంకయ్య

*గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:*
తుదిశ్వాస వరకు కుటుంబాన్ని పార్టికి పార్టి ఆద్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రజలకు సేవలందించడానికి ప్రోత్సహించి పార్టికి తనవంతు ఎనలేని సేవలందించిన పాలడుగు చిన్నవెంకయ్య చిరస్మరణీయుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు పాలడగు భాస్కర్ తండ్రి పాలడుగు చిన్నవెంకయ్య ఇటివల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఇంధిరానగర్‌లోని సొంతనివాసంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధజగా పాల్గొని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య, ఎస్.వీరయ్య, ఉపా ద్యాయ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, మిర్యాలగూడ మాజిఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజి ఎమ్మెల్సి చెరుపల్లి సీతా రాములు, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ, రాష్ట్రకమిటి సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జి.రాములు, టి.జ్యోతి, డి.జి నర్సింహ, పిసోమయ్య, భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం సంస్మరణ సభలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.



ఈకార్యక్రమంలో పార్టి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు వివిధ పార్టిల నాయకులు సాధుల శ్రీనివాస్, సోమయ్య, వీరయ్య, కవిత, రాజన్న, కందునూరి శ్రీనివాస్, ఈశ్వరలింగం, గిరిప్రసాద్, హరి, ధనియాకుల రామారావు, తాళ్ళపల్లి కృష్ణ, సత్యనారాయణ, సక్రు, రాధాకృష్ణ, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, తదితరులున్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

**- కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార మంత్రి బిఎల్ వర్మ**

*తొర్రూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*



తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో నియోజక వర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో కేంద్రమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెపుతూ పబ్బం గడుపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే వాటిని తామే చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై రాష్ట్రంలో బిజెపి పట్టం కట్టేందుకు సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె కుమార్, పూసల శ్రీమాన్, రంగు రాము, పరిపాటి రామ్మోహన్ రెడ్డి, పైండ్ల రాజేష్, గుగులోతు మదన్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద అన్నదానం

*గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:*
మండల పరిధి రాంపురం గ్రామంలోని 2వవార్డులో గణేశ్‌ఉత్సవ కమిటి నిర్వహిస్తున్న గణపతి మండపం వద్ద రాంపురం పంచాయితీ ఉపసర్పంచ్ ఎడపల్లి నవత ఉపేందర్ దంపతులు అన్నదానం నిర్వహించారు. తొలుత గణపతి మండపం వద్ద వారు భక్తులతో కలిసి స్వామివారికి పండ్లు, పూలు, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సుమారు 600మంది భక్తులు అన్నదానాన్ని సద్వినియోగం చేసుకున్నారని దాతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు నాగరాజు, రమేష్, శ్రీను, నరేష్, మల్లయ్య, శ్రీను, గ్రామస్తులు, తదితరులున్నారు.

## విద్యార్థుల ప్రగతికి దోహదం

**-తాడ్వాయిలో కంటిపరీక్షల కేంద్రం ఉండాలి**

**-వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**

**-వనవాసీ బృందం ప్రతినిధులు ఎన్నో సేవలందించారు**

**-పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు సూచన**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*



ఆదివాసీ విద్యార్థులు ప్రగతి చెందాలని అందుకు కంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని అన్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. మొదట వైద్యశిబిరానికి ముందుగా కొబ్బరికాయ కొట్టి శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు, సిబ్బంది తరగతుల వారిగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తాడ్వాయి కేంద్రంలో కంటి పరీక్షల కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. తాడ్వాయిలోని వనవాసీ కళ్యాణపరిషత్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వనవాసీ కళ్యాణపరిషత్ ప్రముఖులు గార్లపాడు గుర్రం రాజు మాట్లాడుతూ 1952 డిశంబర్ నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిస్సా అదిలాబాద్ రాష్ట్రాలలో ప్రారంభించిన వనవాసీ కళ్యాణపరిషత్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలను అందించామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిరితేనే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంకంపల్లి, తుపాకులగూడెం, ఏటూరునాగారం, శంకరాజుపల్లి, మంగపేట, మండలాల నుండి ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. పాల్గొన్నావారు ములుగు జిల్లా సంఘటన మంత్రి నూనెరాజు, ఏటూరునాగారం కందకార్యనిర్వహకులు తిప్పనపెళ్ళి రమేష్, జగదీష్, కృష్ణ, రవి, ఏకోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పాము కాటుతో ఆటోడ్రైవర్ మృతి

*మరిపెడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు విషసర్పం కాటువేయడంతో ఆటోడ్రైవర్ మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బొమ్మగాని మహేష్ (30) ప్యాసింజర్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి వరకు ఆటో నడిపి ఇంటికి వచ్చి ఇంటి ముందు వరండాలో నిద్రపోయాడు. ఆదివారం తెల్లవారుజామున పాము కాటువేయడంతో నోటి నుండి తెల్లటి నురుగులు రావడంతో కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య రేణుక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ముస్లీంల వివాహాల పురోహితుడిగా ఎస్‌కె. అక్రమ్

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*



కాజీపేట దర్గా పీఠాధిపతి వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రధాన ఖాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ ఖుస్రోపాషా నుండి మహబూబాబాద్ ముస్లీంల వివాహాల పురోహితుడి (ఖాజీ)గా ఎస్‌కె. అక్రమ్ ఆదివారం నియమితు లయ్యారు. అనంతరం ఖుస్రోపాషా మాట్లాడుతూ మహ బూబాబాద్, కురవి మండలాలలో జరిగే ముస్లీంల నిఖా వివాహాలకు అధి కారికంగా ఖాజీగా వ్యవ హరిస్తారని తెలిపారు. పూర్తి సమాచారం కోసం సెల్ నెం. 99854 61147ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

*గార్ల, సెప్టెంబర్4 ప్రభాతవార్త:*



ఖమ్మం పట్టణంలోని సత్యశ్రీ జనరల్ హస్పిటల్ సహకారంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈసందర్బంగా వైద్యులు అశ్వని సిద్దార్ధ, సాధన్ సిద్దార్ధ, దివ్యశ్రీలు రోగులను పరిక్షించి మందులు అందించారు. ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ మాట్లాడుతు సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో 151మంది వివిధ రోగాలతో వచ్చిన వారిని వైద్యులు పరిక్షించి ఉచితంగా మందులు అందించారని, వారిలో 14మందికిఅత్యవసర సర్జరీ అవసరముందని వైద్యులు సూచించారని ఆయన తెలిపారు. వైద్యశిభిరాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి సంఘం ఆద్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘం ఆద్వర్యంలో వైద్యులను ఆత్మీయంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యదర్శి పుల్లఖండం కనఖశేఖరం, సభ్యులు కొదుమూరి రాకేష్, బీరవెల్లి.వరప్రసాద్, పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్, బోనగిరి.శ్రీనివాసరావు, రవికుమార్, శ్రీరంగం సోమేశ్వరరావు, అత్తులూరి భాస్కర్, చందాసుమన్, చ ందాశ్రీకాంత్, తదితరులున్నారు.

# పడిశాల వీరభద్రయ్య అపరగాంధీ : మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:



ఆంధ్రబాలికల జూనియర్ కాలేజీ వ్యవస్థాపకులు కీ.శే పడిశాల వీరభద్రయ్య అపరగాంధీ సౌమ్యులు, సాత్వికులు అని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం వీరభద్రయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి పాల్గొని వీరభద్రయ్య చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి నివాళ్లర్పించారు. అనంతరం 52 ఏళ్ల పూర్తి చేసుకున్న ఆంధ్రబాలిక జూనియర్ కాలేజి అధ్యాపక బృందానికి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీని కలిశారో లేదో కానీ, వారు గాంధీజీ జీవితాన్ని అనుసరించారని, గాంధీజీ లాగే వారి జీవితం క్రమశిక్షణతో కూడినదని ఒక పూట బోజనం, ఒక పూట అల్పాహారం ప్రతి సోమవారం మౌనవ్రతం పాటించేవారని, అత్యంత క్రమశిక్షణతో వ్యాపారాన్ని సేవను, ఏక కాలంలో కొనసాగించిన మహానుభావుడు ఒకసారి ఇన్‌కమ్ టాక్స్ వాళ్లు వస్తే , పూజ చేసుకుంటూ, బీరువా తాళం వాళ్లకు ఇచ్చేశారటా! ఆది వ్యాపారం లోనూ వారి నిజాయితీకి నిదర్శనమన్నారు. అప్పట్లో ఆగిపోయిన వైశ్య సత్రం నిర్మాణం పూర్తి చేశారన్నారు. కోటి లింగాల గుడికి తన సొంత రెండు ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చారన్నారు. అందులో ఒక ఎకురం అమ్మి, శాశ్వత పూజలు జరిగే విధంగా ఫిక్స్‌డు చేశారన్నారు. పిన్నవారి స్ట్రీట్‌లోని దేవాలయాన్ని అభివృద్ధి చేసింది కూడా ఆయనే అన్నారు. స్త్రీలకు విద్య వద్దు అన్న రోజుల్లో బాలికల కోసం స్కూల్‌ని, కాలేజిని పెట్టడం మామూలు విషయం కాదన్నారు. ఆ కాలంలోనే మూడు



అంతస్తుల భవనం నిర్మించి స్త్రీల విద్యకు అత్యున్నమైన సదుపాయాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు.

## శ్రీసాయి కాలనీలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



శ్రీసాయి కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీసాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించి కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుంపల మహేందర్, దుంపల రాజు, రాము, శిథిరాల వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు రాష్ట్రమహాసభల విజయవంతానికి ఆహ్వాన సంఘం ఏర్పాటు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) రాష్ట్ర మూడవ మహాసభలు నవంబర్ 4,5,6తేదీలలో జరుగనున్నాయని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి విద్యార్థులు మేధావులు సామాజిక ఉద్యమకారులు ప్రగతిశీల ఉద్యమ శ్రేయోభిలాషులతో కూడిన ఆహ్వానసంఘం ఏర్పాటు జరిగింది. ఆదివారం హంటర్‌రోడ్డులోని ఎలక్ట్రిసిటి డిప్లమో ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్‌లో పీడీఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశరాం అధ్యక్షతన రాష్ట్ర మహాసభల ఆహ్వానసంఘం సమావేశం జరిగింది. సమావేశానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర క్యాదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పీడీఎస్‌యు వ్యవస్థాపకులు జార్జిరెడ్డి యాబైఏళ్ల అమరత్వం ఇప్పటికి పీడీఎస్‌యు విద్యార్థులకుస్ఫూర్తి దాయకమైందని, శాస్త్రీయ విద్యసాధన సమసమాజ స్థాపన లక్ష్యంగా గత 48సంవత్స రాలుగా పోరాడుతుందని, విద్యార్థుల సంక్షేమంకోసం సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను రాజనిర్బంధాలను పీడీఎస్‌యు ఎదుర్కొంటుదని తెలిపారు ఆహ్వాన సంఘం అధ్యక్షు రాలుగా ప్రొ.కాత్యాయని విద్యహే, కార్యదర్శిగా ఈడంపాక విజయ్‌కన్న, కోశాధికారిగా ఆరేల్లికృష్ణ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ జిల్లా కార్యదర్శితోపాటు ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలు, 150 మందితో కూడిన ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి కోటేశ్వర్, బండి కోటేశ్వర్, నున్న అప్పారావు, ఎలకంటి రాజేందర్, సాదురాజేష్, వెంకట్‌నారాయణ, మొగిలి వెంకట్‌రెడ్డి, అజయ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని నడిపించే కథానాయకులు గురువులు

### కమీషన్ చైర్మన్ నాగుర్లపల్లి వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:



హన్మకొండలోని ఇందిరానగర్‌లో నాగుర్ల నిలయంలో ఆరె కుల విద్యావంతు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ మన కులంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రతిబింభించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యావంతుల వేదిక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భలేరావు, మనోహర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెండా రాజేష్, ఎస్ఐఓఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు, ప్రిన్సిపాల్ అప్పాల శ్రీనివాస్, గణపతిశర్మ, ప్రొ.తిరుమలరావు, మారుజోడు నర్సింహారావు, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాఅన్నదానం

పోచమ్మమైదానం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ మహా నగరంలోని 12,13, 24,28 డివిజన్లలో గణపత నవరాత్రి ఉత్స వాలలో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నప నేని నరేందర్, స్థానిక కా ర్పో రే ట ర్ల సంయుక్తంగా పలు డివిజన్లలోని యూత్ అసోసియేషన్‌లు, మున్నూరుకాపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని మండపాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి స్వయంగా ఎమ్మెల్యే స్థానిక కార్పోరేటర్లుకలిసి భక్తులకు వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు విశిష్ట పూజలు మహా అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నవేళ ప్రజలందరు గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతోఎంతో ఘనంగా జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని, అంతేగాకుండా అన్నిదానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ప్రతీ ఒక్కరు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు గందెకల్పన నవీన్, కావటి కవిత, సురేష్‌కుమార్ జోషి, ఆకుతోట రామతేజస్విని శిరీష్, బస్వరాజు కుమారస్వామి డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కొనసాగాలి

### వినాయక మండప నిర్వాహకులకు హన్మకొండ పోలీస్ వారి సూచన

హన్మకొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కొనసాగాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ మండప నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం పద్మాక్షి గుండం నుండి సిద్దేశ్వర ఆలయం గుండంకు మార్చబడిందని, సిద్దేశ్వర ఆలయంకు రోడ్డు ఇరుకుగా ఉండడం వలన కేవలం ట్రాక్టర్లు ఆటోలతో వచ్చే వినాయకులకు మాత్రమే అనుమతించడం జరుగుతుంది. (లారీలు భారీ వాహనాలలో వచ్చే విగ్రహాలకు అనుమతి లేదు) కావున భక్తులు ఇది గమనించాలన్నారు. పద్మాక్షి గుండం నుండి ఎడమవైపు తిరిగి అక్కడ నుండి సిద్దేశ్వర ఆలయ గుండంలో నిమజ్జనం చేసి వడ్డెర కాలనీ మీదుగా శాయంపేట రోడ్డుకు బయటకు వెళ్లే మార్గం కలదు. వినాయక మండప నిర్వాహకులు ఇది గమనించి నిమజ్జంన సజావుగా ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు.

## గురుకులాల అభివృద్ధికి స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు

### ప్రాంతీయ సమన్వయ అధికారి ఎస్.విద్యారాణి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



గురుకులాలను విద్యార్థుల సౌకర్యార్థంగా స్వచ్ఛ గురుకులాలుగా తీర్చిదిద్దాలని వరంగల్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎస్.విద్యారాణి అన్నారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్య సంస్థ వరంగల్ రీజియన్‌లోని హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగులలో 19 సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు/ జూనియర్ కళాశాలల్లో డిగ్రీ కళాశాలల్లో నేటి నుండి 11వ తేది ఆదివారం వరకు స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు నిర్వహంచబోతున్నామని, వరంగల్ ప్రాంతీయ సమన్వయ అధికారి తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సీజనల్ వ్యాదులు, విష స్వరాలు ప్రభలకుండా పాఠశాల కళాశాలలు శోభాయమానంగా ఉండటానికి సరైన వాతావరణం ఏర్పరుచుకోవడానికి వారం రోజుల పాటు జరిపే కార్యక్రమాలు ఉపకరిస్తాయని వారు పేర్కొన్నాయి.

## వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

శాయంపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో కాంగ్రెస్ గ్రామకమిటీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. మాందారిపేటలో అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కుక్కల తిరుపతి, కొమ్ముల జీవన్, సూరంపేటలో గోపు శ్రీనివాస్, అల్లిపు సునీల్‌రెడ్డి, నరసింహులపల్లిలో యారా రాజిరెడ్డి, ముసుకు కృష్ణ, కొత్తగట్టు సింగారంలో మాడిశెట్టి చిరంజీవి, కుకిడి రాజేందర్‌రావును అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమించడం జరిగింది. ఈసందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాటా్లడుతూ కొత్తగా ఎంపికైన కమిటీ సభ్యులు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూరాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులువైనాల కుమారస్వామి, చిందం రవి, మామిడిపల్లి సాంబయ్య, తడుక కుమారస్వామ, నిమ్మలరమేష్, కట్టయ్య,కుక్కల భిక్షపతి, నాగేశ్వరరావు, అమర్ పాల్గొన్నారు.




# సాంఘీక సంక్షేమ గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకులాల్లో నెలకొన్న సమస్యలు ఎబీఎస్ఎఫ్, టీడీవీవీ ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ సాంఘీక సంక్షేమ గురుకుల కార్యాలయం ముందు ధర్నాఅనంతరం డిప్యూటి సెక్రటరి హనుమంత్‌కి వినతిపత్రం అందజేశారు. బొట్లనరేష్, బట్టు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కేజీ టూ పీజీ ఉచిత విద్య విధానంలో అమలు జాప్యం జరిగిందని చాలా మంది ఎస్సీ విద్యార్థులకు కోటి



ఆశలతో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల అర్హత పరీక్ష రాసి అర్హత సాధించి గురుకు పాఠశాలలో చేరితే విద్యార్థుల ఆశలు ఆవిరై పోయే విధంగా గురుకుల పాఠశాల ఉండడం చాలా బాధాకరంగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికి గురుకుల పాఠశాలలో కనీస వసతి లేక విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడి అధిగమిస్తూ విద్యను అభ్యాసించే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖేష్, శ్రీకాంత్, వినయ్, క్రాంతి, ప్రసాద్, రాజు, రమేష్, రవీందర్, బిక్షపతి, సందీప్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన బ్రహ్మకుమారీస్

నర్సంపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త



స్థానిక బ్రహ్మకుమారీస్ కేంద్రంలో టీచర్స్ డేను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల నుండి ఒక టీచర్‌ని సన్మానిస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో బ్రహ్మకుమారీస్ కల్పన అక్కయ్య మాట్లాడుతూ భావిభారత నిర్మాణ కర్తలు సమాజం అనే దేవాలయంలో ఉపాధ్యాయులే మంచి పురోషితులు అని వర్ణిస్తూ వీరు ఒక అక్షరం కార్మికులని తెలియజేశారు. టీచర్స్ పైన చాలా గొప్ప బాధ్యత ఉంటుంది. టీచర్ విద్యార్థులకు తమ యొక్క పాఠాలను బోధిస్తూనే జీవిత పాఠాలను కూడా తెలియజేయాలని సూచనలను ఇచ్చారు. వారి వ్యక్తిత్వంద్వారా వ్యవహారం ద్వారావిద్యార్థులను చాలా ప్రభావితంచేస్తూ ఉంటారు. టీచర్లనే విద్యార్థులు అనుకరిస్తూ ఉంటారని తెలియజేశారు. వర్తమాన సమయంలో విలువలతో కూడినవిద్యను కూడా నేటి విద్యా వ్యవస్థలో జోడించినట్లయితే నేడు సమాజంలో జరుగుతున్నటువంటి ఎన్నో రుగ్మతలను మనం రూపుమాపవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జహంగీర్, దూలం రాజేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తే చర్యలు

దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

అక్రమంగా పీడీఎస్ బియ్యం తరళిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో లింగయ్య ఇంటిలో 9 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉంచారన్నారు. దుగ్గొండి పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేయగా ఇంట్లో నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల బియ్యం ఉన్నాయన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారన్నారు.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో మహాన్నదానం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కొసవాడలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద చెన్నారావుపేట మండల తెరాస నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహాఅన్నదానాన్ని ఎస్ఐ తోట మహేందర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, కంది వెంకట్‌రెడ్డి, కృష్ణ చైతన్యరెడ్డి, జడ్పికోఆప్షనన సభ్యులు ఎండి.రఫిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్నిధానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బాధ్యులు ఎదురబోయిన వీరేంద్రనాథ్, ముక్తీశ్వర్, చెట్లబోయిన విజేందర్, ఎదురబోయిన ప్రసాద్, చిరుతం రాజు, కుసుమ విజేందర్, అడుప అశోక్, అడుప మహేష్, హంస మమేందర్‌రెడ్డి, రొడ్డ అశోక్, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల సాంబయ్య, నాయకులు, ఎండి.బాషు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర దేవాలయంలో మహాన్నధానం

నర్సంపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



పట్టణంలోని మాధన్నపేట కట్టపై శ్రీరామలింగేశ్వరదేవాలయం ఆవరణంలో ఈత సంఘం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రిలో భాగంగా ఐదో రోజు పురస్కరించుకొని కుంకుమార్చన, మహాన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా నిత్య పూజ అర్చకులు తివారి, దేవీశ్‌మిశ్రా పూజా కార్యక్రమంలో ప్రారంభించగా కలశం వస్త్రం కుంకుమ పసుపు, అగరవత్తి, దీపారాధన టెంకాయలత పల పుష్పాలతో గౌరమ్మ పూజ వినాయక పూజలో లక్ష్మీ పూజ కుంకుమార్చనతో వమిళలు ఘనంగా భక్తితో పూజలు జరిపించగా ఘనంగా మహాన్నదానం చేశారు. విగ్రహ దాత చిదిరాల శరత్, అన్నదాత శింగిరికొండ మాధవశంకర్ రజినిగుప్తా, కొల్లూరి లక్ష్మీనారాయణ పద్మ, వజినపల్లి వెంకటేశ్వర్లు శారద, పంబి చంద్రమౌళి, ఆకుతోట రాజేందర్ స్వప్న, బూరగోని సారయ్య, భాగ్యలక్ష్మి, గండు సంతోష్, గుగులోతు హర్యానాయక్, వాసం పాపయ్య పాల్గొన్నారు.

## దానాలలో మహాధానం అన్నదానం

దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

దానాలలో మహాదానం అన్నదానం చాలా గొప్పదని కోరమండల్ అగ్రి సైన్స్ వరంగల్ ఏరియా సేల్స్ అధికారి కూనూరి సతీష్‌కుమార్ అన్నారు.



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరమండల్ అగ్రిసైన్స్ అధినేత పబ్బతి వెంకటమోహన్ జ్ఞాపకార్థం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలు చేయడం చాలా గొప్పదన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మంచి గుణమన్నారు. కాగా మండలంలోని గిర్నిబావి హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ప్రశాంత్, కొలిపాక సాయి, కొలిపాక రాంప్రసాద్, పిల్లల చిరంజీవి, కొలువుల స్వామి, నాంపెల్లి రాజేష్, కందకట్ల పూర్ణచందర్, కూనూరి నరేష్, హరీష్, అనుముల రాజేష్, అనుముల మల్లారెడ్డి అంజయ్య తదితరులున్నారు

## అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది

తొర్రూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని ఎస్సై గంధ్రాతి సతీష్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని భగత్‌నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపాల వద్ద మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఎస్సైతో పాటు వార్డు కౌన్సిలర్ మణిరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, విక్రమ్ కుమార్, సాయినాథ్, ట్వింకిల్, అన్వేష్, కృష్ణప్రసాద్, రఘు, తడిగెల వెంకన్న, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో పిహెచ్‌డి విద్యార్థి మృతి

ఖానాపురం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త





జ్వరంతో పిహెచ్‌డి చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని రాగంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. జోలం రాజశేఖర్ చిన్నప్పటి నుండి చదవుల్లో అందరి కంటే ఎప్పుడు ముందు ఉండేవారు కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నాడు. ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డి చేస్తున్నాడు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడని కళలు కన్న కుటుంబ సభ్యులకు రాజశేఖర్ మృతితో వారికి కన్నీళ్లే మిగిలాయి. రాజశేఖర్ మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి మృతదేహానికి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఆర్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ బొప్పిడి పూర్ణ, సర్పంచ్ ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయితీ పాసుల శిభిరం

నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

నేడు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో దివ్యాంగులకు సంబందించిన తెలంగాణ ఆర్టీసి రాయితీ పాసుల శిబిరం నిర్వహించనున్నట్లు నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్ బాబునాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్టీసి అందించే రాయితీ పాస్‌లు ఈ శిబిరంలో ఇవ్వబడుతాయని ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల దివ్యాంగులు వినియోగించుకోవాలన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆదార్ కార్డు జిరాక్స్, సదరం ధృవీకరణ పత్రం జిరాక్స్, ఒక ఫోటో తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరం ఏర్పాటుకు దివ్యాంగుల మండల అధ్యక్షుడు చొరవ తీసుకున్నట్లు అదేవిధంగా బస్సుపాస్ కోఆర్డినేటర్ దేవేందర్ శిబిరం నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## మేపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషన్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా మన్మకొండలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షులు డా.కొత్తట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కుటుంబంతో పాటు జాతీ అభివృద్ధికి విద్యావేత్తలైన ఉపాధ్యాయులు సమయం కేటాయించి.. ఆర్థికంగా చేయూతనివ్వాలని అన్నారు. సంఘాలు ఏవైనా ముదిరాజ్ జాతి అభ్యున్నతికి ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఉన్న ముదిరాజ్‌లను ఏకం చేసి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక బాధ్యులు రేగుల మొగిళి ముదిరాజ్, గుంద్ర చంద్రశేఖర్, ముదిరాజ్, మోనాల రమేష్, పొన్నం రాజు, పోలు పరమేశ్వర్, ఉపాధ్యాయులు బోయిని రమేష్, అశోక్, సదానందం, ప్రవీణ్, అర్జున్, మదు, పృద్విరాజ్, సురేషన, బాబు, శ్రీలత, రాజేశ్వరి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యా బోధనలో వీడని జోడి

**ఒకే మాట... ఒకే సంకల్పం...**

**13 ఏళ్లుగా కలిసి విద్యార్థులకు బోధన**

**నాడు రామకిష్టాపూర్ నేడు వడ్డెర గూడెం**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వడ్డెర గూడెం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తాటిపాముల రాజేశ్, సాయబోయిన విజయ భాస్కర్‌లు విద్యాబోధనలో 13 ఏళ్లుగా కలిసి కట్టుగా పనిచేస్తున్నారు. ఒకే సంకల్పం... ఒకే మాటతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారు. జీరో స్ట్రెంత్ ఉన్న పాఠశాలలను వారు ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ల్యాప్ టాప్ ద్వారా బోధన చేస్తూ విద్యార్థుల్లో అసక్తిని పెంపొందిస్తున్నారు. హన్మకొండ పట్టణానికి చెందిన తాటిపాముల రాజేశ్ ఎంఎస్సీ ఎంఈడి వరకు చదివి ప్రస్తుతం గణితంలో రిసెర్చ్ చేస్తున్నారు. ములుగు పట్టణ కేంద్రానికి చెందిన సాయబోయిన విజయ భాస్కర్ సైతం ఎం.కాం బిఈడి వరకు చదువుకున్నారు. వీరిద్దరు ఉపాధ్యాయులు వెంకటాపూర్ మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన రామకిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2009లో విధుల్లో చేరారు. అప్పటికీ ఆ గ్రామంలోని పాఠశాలలో కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. గ్రామం నుండి విద్యార్థులంతా ప్రైవేటు పాఠశాలలకు స్కూల్ బస్సుల్లో వెళ్లే వారు. ఈ క్రమంలో రాజేశ్, విజయ భాస్కర్‌లు విధుల్లో చేరగానే గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలోని విద్యార్థులు ఎవరు కూడా ప్రైవేటుకు పంపకుండా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా బోధనపై వారు హామి ఇవ్వగా గ్రామంలోని 40 మంది విద్యార్థులు వంద శాతం నమోదయ్యారు, ప్రైవేటు పాఠశాలలకు ఏ ఒక్క విద్యార్థి వెళ్లకుండా అందరు ప్రభుత్వ పాఠశాలకే పంపించారు. ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థులకు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధన చేస్తూ, ల్యాప్ టాప్‌ను వినియోగించి డిజిటల్ క్లాసులు చెబుతూ కృత్యాధార బోధన చేశారు. 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను సుమారు 15 మందిని వివిధ గురుకుల పాఠశాలల్లో పరీక్ష రాయించి చేర్పించి, డ్రాపవుట్ కాకుండా వారి భవిష్యత్తును తీర్చిదిద్దారు.

**రామకిష్టాపూర్ నుండి వడ్డెర గూడెం...**

రామకిష్టాపూర్ పాఠశాలలో 9 ఏళ్లు పనిచేసిన ఈ జోడీ టీచర్స్ 2018 లో జరిగిన సాధారణ బదిలీలలో అక్కడి నుండి ఇదే మండలానికి చెందిన కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లారు. అప్పుడు ఆ పాఠశాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. గత రెండేళ్లుగా ఆ పాఠశాలలో విద్యార్థులు అసలే లేకపోవడంతో డిఫంక్ అయింది. అలాంటి స్కూల్‌ను వీరిద్దరు ఉపాధ్యాయులు సంకల్పంతో పాఠశాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాలను తాత్కలిక మరమ్మతులు చేపట్టారు. ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యా బోధన పై భరోసా ఇచ్చి 38 మంది విద్యార్తులను పాఠశాలలో చేర్పించుకున్నారు. ఈ పాఠశాలలో గత నాలుగేళ్లుగా విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారు. కృత్యాధార బోధన చేస్తూ, ప్రతి శుక్రవారం, శనివారం రోజుల్లో ల్యాప్ టాప్ ద్వారా బోధన చేస్తున్నారు. బ్రిక్స్ మ్యాథమెటిక్స్‌లో ఆన్‌లైన్ పరీక్షా రాయించి వారికి గణితంలో ఆసక్తి పెంపొందిస్తున్నారు. వీరి బోధన, నిబద్ధత, పట్టుదలతో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తు బాగుపడటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.






## ఎస్సైని సన్మానించిన వైఎస్సార్‌టిపి

**శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు సహకారం**

**జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి**

**ములుగు జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల నూతన ఎస్.ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాజొద్దీన్‌ను వైఎస్సార్‌టిపి జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్




ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మైదాన ప్రాంత జిల్లా అధ్యక్షులు బానోతు రాజేందర్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్, ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి, నాయకులు బాగే నరసింహులు, దుగ్యాల ప్రవీణ్, తడక బిక్షపతి, తాళ్లపిల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం మీద ఉన్న యావ సమస్యలపై లేదు

**-- పాలకులు,అధికారులల్లో కొరవడిన చిత్తశుద్ధి..!**

**-- జిల్లాలోని అవినీతి అధికారులకు అండ ఎవరు..?**

**-- తెలంగాణ ఉద్యమకారుడు రాయబారపు రమేష్**

*ములుగు టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*

అధికారం మీద ఉన్న యావ సమస్యల పరిష్కారంపై లేదని, ప్రజలు నానా అవస్థలు పడుతున్న పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుడు, దివ్యాంగుల సమస్యల సాధన వేదిక అధ్యక్షుడు రాయబారపు రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలను బలోపేతం చేసుకోవడంలో నిమగ్నమై విమర్శలు, ప్రతి విమర్శలు, చీత్కారాలు, దాడులు, అరెస్టులతోనే కాలం వెళ్లబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకున్నది పార్టీల బలోపేతాలకోసమేనా..? ప్రజా సమస్యలు వద్దా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతి, మాఫీయాలు పెచ్చురిల్లి పేదల ఉసురు తీస్తుంటే పాలకులు మాత్రం పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచంలో లేని ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణలో ఉన్నప్పుడు పోలింగ్‌కు ముందు రోజు కోట్ల రూపాయలతో ఓట్లను కొనుగోలు చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం ప్రజా సంక్షేమ పథకాలతో ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకులు నీతులు వల్లించడమే తప్ప, క్షేత్రస్థాయిలో శూన్యమని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు కుమ్మక్కై ప్రజా సమస్యలను విస్మరించి అవినీతి వేటలో మునిగిపోయి పేదల రక్తాన్ని అవినీతి సొమ్ముగా కాజేస్తున్నారని అన్నారు. అధికారం దక్కిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అభివృద్ధిని ఆగం చేయడంలో లీనమైపోయి ప్రజాస్వామ్య వ్యవస్థను కూనిచేస్తూ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే భ్రమలో ఉండి పదవి లాలనపై మక్కువ పెంచుకుంటున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే ధీమా ఉన్నప్పుడు ఎన్నికలప్పుడు చెమటోడుస్తూ జనం మధ్యలోకి వెళ్లాల్సిన అవసరం ఏముందని విమర్శించారు.



ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తులను ఇబ్బందులకు గరిచేయడం పరిపాటిగా మారడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. కుట్ర రాజకీయాలకు ఆజ్యం పోస్తూ వారి డొల్లతనాన్ని ప్రదర్శిస్తున్నారని, ప్రయోజనాలను సంరక్షించడంలో విఫలమై ఎన్నికలప్పుడు ప్రజలను దగా చేసే పనిలో మునిగిపోవడం ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాలకుల వైఖరిలో మార్పు వచ్చి సంక్షేమ పాలనపై దృష్టిసారిస్తే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా మారిందని ప్రజలు గమనించి చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మండలంలో గ్రామ స్థాయి సమావేశాల తేదీలు ఖరార్

**మండల అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్,నర్సింహ నాయక్**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:*

గోవిందరావుపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల స్థాయి సమావేశాలకు తేదీలు ఖరార్ అయ్యాయని గోవిందరావుపేట మండల ఇంచార్జి దుర్గం రమణయ్య ఆదివారం అన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జెడ్పిటీసీ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నర్సింహనాయక్, మండల అధికార ప్రతినిది భూరెడ్డి మధు, రైతు సమన్వయ కో ఆర్డినేటర్ పిన్నింటి మధుసుధన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించబడుతాయని మండల ఇంచార్జి దుర్గం రమణయ్య అన్నారు. ఈ సమావేశాల నిర్వహణ బాధ్యత ఆయా గ్రామాల అధ్యక్షులు వహించాలని అన్నారు. నిర్ణయించిన తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన తెలియజేశారు. ఆయా గ్రామాలలో సమావేశ తేదీలు రామ్ నగర్‌లో సెప్టెంబర్ 4 న ఉదయం 10గం, దుంపలగూడెంలో సాయంత్రం 5. గంటలకు, సెప్టెంబర్ 5, ఉదయం 10. గం. పాపాయపల్లిలో, సాయంత్రం 5. గం. లక్నవరం కోటగడ్డలో, 6న ఉదయం 10. గం. కర్లపల్లిలో, సాయంత్రం 5. లక్ష్మీపురంలో, 7న బాలాజీనగర్‌లో ఉదయం 10. గం. సాయంత్రం గాంధీనగర్‌లో, 9న రాఘవపట్నంలో ఉదయం 10 .గం., సాయంత్రం 5. గంటలకు రంగాపూర్‌లో,, 10న మొట్లగూడెం ఉదయం 10. గం. ముత్తాపురంలో మధ్యాహ్నం 12. గం. లకు, సాయంత్రం 5. గంటల కు సోమల్లగడ్డ, 11న చల్వాయిలో సాయంత్రం 4. గంటలకు, 12న పస్రలో సాయంత్రం 4 గం, 13న గోవిందరావుపేట గ్రామంలో సాయంత్రం 4. గం. లకు సమావేశాలు నిర్వహించబడుతాయని తెలిపారు.



## లక్ష్మీదేవిపేటను మండలంగా ఏర్పాటు చేయాలి

**మండల సాధన సమితి నాయకులు తండ రమేష్**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :*

లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నాయకులు తండ రమేష్ అన్నారు. మండలంగా ఏర్పాటు చేయాలని సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 43వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన లక్ష్మీదేవిపేట మండలం అప్పటి రాజకీయ సమీకరణాల వలన కాలేకపోయిందని తెలిపారు. లోతట్టు గ్రామాలు 15 ఉన్నాయని వీటన్నింటిని కలుపుకొని లక్ష్మీదేవిపేట కేంద్రంగా మండలం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల సౌకర్యం దృష్ట్యా కొత్తగా లక్ష్మీదేవిపేటను మండలంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ దీక్షలో నాయకులు అంతటి రాము, గట్టు శ్రీనివాస్, కారుపోతుల యాదగిరి, అల్లం కుమారస్వామి, పెరుమాండ్ల పున్నం, అజ్మీర హరీష్, పోరిక సీతారాం నాయక్, కొండ శంకర్, గాజవేని ధనుంజయ, రమేష్, సాంబయ్య, రవి, కొండన్న, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# గురుదేవోభవ

**ఉపాధ్యాయులందరికీ ఆధర్శం**

**గురువులను గౌరవించాలి**

**నేడు ఉపాధ్యాయ ధినోత్సవం**



## విద్యార్థులను బావిభారత పౌరులుగా తయారుచేసేది గురువు మాత్రమే : ఎంఈఓ గుగులోతు రాము



తల్లితండ్రులు తమతమ పిల్లల్నీ పాఠశాలకు పంపించినప్పటినుండి చిన్నారి విద్యార్థులను బావిభారత పౌరులుగా తయారుచేసే అవకాశం కేవలం గురువు మాత్రమే సాధ్యమౌతుందని అందుకే గురువుస్థానం పవిత్రమైనది. విద్యావ్యవస్థ మారినా గురువుస్థానం మాత్రం పదిలంగా ఉంటుంది. నేటి విద్యార్థులు ఒక గురువు స్థానాన్ని గౌరవించి మంచినడవడి నేర్చుకుని ఉన్నత స్థితులకు చేరుకోవాలి.

**నెల్లికుదురు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

"మాతృదేవోభవ ! పితృదేవోభవ" "ఆచార్యదేవోభవ" అన్నారు పెద్దలు. తల్లితండ్రులు మనకు జన్మనిస్తే ఆ జన్మకు ఒక సార్ధకత చేకూర్చేది "ఆచార్యుడు" మాత్రమే. ఒక విదంగా చెప్పాలంటే, తల్లితండ్రులు తమతమ పిల్లల మీద మమకారం ఉండడం అత్యంత సహజం. కానీ ఎటువంటి రక్తసంబంధం లేకుండా కేవలం సేవాతత్పరణతో సదావిరజిల్లే "గురువే" తల్లితండ్రులకన్న గొప్పవాడు అని మనం అంగికంరించక తప్పదు. మన సమాజంలో గురువు అంటే ఆజ్ఞానంధకారమునుండి మనల్నీ జ్ఞాన మార్గమున నడిపించేవాడే గురువు. ఇంత పవిత్రమైనది ఈ గురువు స్థానం. అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. ఎందుచేతనంటే ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే సమాజానికి అవసరమయ్యే శాస్త్రవేత్తలను, డాక్టర్లు, లాయర్లు, మేదావులను.. ఇలా అనేక విధాలైన భావిభారత పౌరులను సమాజానికి అందించగల్గిన తరగని శక్తి ఉత్పాదక కేంద్రంలాంటి వాడు "ఉపాద్యాయుడు" అందుకే ఉపాద్యాయుడు సమాజంలో ఎంతో గౌరవించబడుతాడు. ఈ లాంటి ఉపాధ్యాయు వృత్తిలో ఉండి అంచెలంచెలుగా ఎదిగిన డాక్టర్ సర్వేపెల్లి రాధాకృష్ణన్ ఉపాద్యాయుల అందరికీ ఆధర్శం . వృత్తిరీత్యా, వ్యక్తిత్వంరీత్యా, సంస్కారంరీత్యా సర్వేపలి రాధాకృష్ణన్ ఎంతో ఉత్తముడు. స్వశక్తితో అసాధరణ ప్రజ్ఞాపాటవాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిశారయన. ఉపాధ్యాయవృత్తికే ఆధర్శంగా నిలిచిన ఆచార్యులు సర్వేపెల్లి రాధాకృష్ణన్ తెలుగువారు కావడం మనందరికి గర్వకారణం. ఆయన పుట్టినరోజు ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ ధినోత్సవంను నిర్వహించుకుంటాం.

సర్వేపల్లి రాధాకృష్ణన్ నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృతిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిఎడిన వ్యక్తి రాధాకృష్ణన్. ఎదుటివారికి భోదించడం వలన తన విజ్ఞానం వృద్ధిచెందుతుందని మనసా, వాచా నమ్మనవ్యక్తి సర్వేపల్లి. కష్టతరమైన అంశాన్ని కూడ విద్యార్ధులకు అతి సులభంగా బోధించేందుకు తహతహలాడే గురువు సర్వేపల్లి. ఉపాధ్యాయుడి బాధ్యత గురుతరమైందని, అలాంటి బోధనావృత్తికి తలమానికగా నిలిచిన మహోన్న విజ్ఞాని డాక్టర్ సర్వేపల్లి రాధాకృషన్ గురించి క్లుప్తంగా నేడు తెలుసుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మనందరికి ఉంది.

సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888వ సంవత్సరం సెప్టెంబర్ 5న మద్రాసుకు సమీపంలోని తిరుత్తణిలో జన్మించాడు. ఆయన తల్లితండ్రులు వీరస్వామి, సీతమ్మలు. తండ్రి వీరస్వామి నాటి జమీందారు వద్ద తహసిల్దార్‌గా పనిచేసెవారు. వీరి మాతృభాష తెలుగు, సర్వేపల్లి బాల్యం, పాఠశాల విద్యాభ్యాసం తిరుత్తణిలోనే గడిచిపోయింది. అతువాత మద్రాసు క్రిస్టియన్ కాలేజీనుండి ఎంఏ పట్టాపొందారు. 1906లో రాధాకృష్ణ 16వ ఏట శివకామేశ్వరీతో వివాహం జరిగింది. వీరి దాంపత్యానికి ఐదుగురు కూమార్తెలు, ఒక్క కూమారుడు జన్మించారు. ఆయన సతీమణి శివకామేశ్వరీ 1956లో మరణించారు. రాధాకృష్ణన్ స్వతహాగా బాల్యంనుండి అసాధరణ తెలివితేటలు కనపర్చేవారు. ఆయన తెలవితేటలకు ఉపాధ్యాయులే ముగ్దులైయ్యేవారు. విద్యార్థికి, ఉపాద్యాయునికి మద్య సంబందం ఏలా ఉంటుందో విడమర్చిన చెప్పారాయన. తొలుత అధ్యాపకుడుగా, వైస్ చాన్సులర్‌గా, దౌత్యవేత్తగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఇలా అంచెలంచేలుగా ఎదిగి ఆయన చేసిన సేవలు చాలగొప్పవి, అనితరసాధ్యం. ఆయన అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితం లోని అసాధారణ కోణాలను మనకు వెల్లడిస్తాయి.

సర్వేపెల్లి రాధాకృష్ణన్ 21 ఏళ్ళవయస్సులోన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజిలో అధ్యాపకుడుగా పనిచేశారు. తత్వశాస్రంలో ఆయన ప్రతిభను గుర్తించినన మైసూరు విశ్వవిద్యాలయం ఆయన్నీ ప్రొఫేసర్‌గా ఆహ్వానించింది. ఆయన ఉపాన్యాసాలతో విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకునే వారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో అచార్యుడిగా ఉన్న సమయంలో 'భారతత్వశాస్త్రం' అనే గ్రంథంను రచించాడు. ఆగ్రంథం విదేశీ పండితుల ప్రశంశలు అందుకుంది. "మీరు ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ తీసుకుని ఉంటే మీకు ఇంకగొప్ప పేరు వచ్చేది" అని ఓ మిత్రుడు అనగా సర్వేపల్లి నేను ఆక్సుఫర్డుకు వెళ్తే అద్యాపకునిగా మాత్రమే వెళ్తా-విద్యార్థిగా మాత్రము కాదు అన్నారట. దీనిని బట్టి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు స్వదేశీ విద్యాలయాల పట్ల ఉన్న గౌరవం ,ఆత్మాభిమానం ఎంతో ఉందో తెలుస్తుంది. అటుతరువాత వివిద దేశాల్లో తత్వశాస్త్రంపై ఉపాన్యాసాలు ఇచ్చి మాతృదేశ కీర్తిని పెంచిన ఘనత ఆయనక దక్కుతుంది. 1931లో ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌చాన్సిలర్‌గా, 1946లో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా, అప్పటి ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952-62వరకు భారత ఉపరాష్ట్రపతిగా, 1967వరకు రాష్ట్రపతిగా పనిచేశారు. ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ 1969లో భాతర ప్రభుత్వం ఆయనకు "భారతరత్న" అవార్డుతో సత్కరించింది. 1975 ఏప్రిల్ 17న ఆయన తుదిశ్వాశ విడిచారు.

## ఎల్లవేళల విద్యార్థి మంచి భవిష్యత్‌ను కోరుకునేది గురువు : బొమ్మరాతి సాయిలు టీచర్

కాల క్రమేన మారుతున్న ఈ విద్యావ్యవస్థలో అనునిత్యం ఉపాద్యాయులు నూతన విషయాంశాలను శోధిస్తూ విద్యార్థులకు తీర్చిదిద్దాలిన అవసరం ఎంతైనా ఉంది. ఏలాంటి లాభాపేక్ష లేకుండా శిష్యుని ఎదుగుదలను కోరుకునేది ఒక్క గురువు మాత్రమే. గురువులకే గురువైన సర్వేపల్లి రాధకృష్ణన్ ఆధర్శంగా తీసుకుని ఉపాద్యాయులు ముందు కెళ్ళాలి.



## తెలంగాణ గవర్నర్‌ని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ బృందం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

హైదరాబాద్ రాజ్ భవన్‌లో ఆదివారం వాస్విక్‌ఫౌండేషన చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌ను రాజ్‌భవన్ పిలుపుమేరకు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా జ్ఞాపికను, పచ్చని మొక్కను అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ మీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలని చూశానని, మీరు ఈ మధ్యన తీసుకున్న కార్యక్రమం మట్టిప్రతిమలు, మట్టిపాత్రలను వాడుతూ పర్యావరణాన్ని సమస్త జీవకోటిని కాపాడాలనే కార్యక్రమం నాకు చాలాభాగా నచ్చిందని, అందుకే మీతో మాట్లాడి మావంతు సహకారం అందిస్తామని తెలియచేసేందుకే ఈరోజు మిమ్ములను పిలిపించినట్లు తెలిపి అభినందించారు. వచ్చేసంవత్సరం ఒక లక్ష గణపతి మట్టిప్రతిమలను నెలకొల్పే విధంగా కృషిచేద్దాం అని తెలిపారు. అదేవిధగా మట్టిపాత్రల వినియోగానికి మావంతు సహకారం ఎల్లప్పుదు ఉంటుందని తెలిపారు. ఇదేవిధంగా సమాజ హితం కోరుతూ ఎల్లప్పుడూ మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**భూపాలపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఇల్లందు క్లబ్ హౌస్ కలెక్టరేట్ ఆవరణలో రేపు మధ్యాహ్నాం 2గంటలకు అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**-జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..**

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల విబాగం నుండి టి.నిర్మల జెడ్పీహెచ్‌ఎస్ రంగయ్యపల్లి నుండి అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ విభాగం నుండి బి.సతీష్, ఇంగ్లీష్, జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు మహదేవపూర్, బి.ప్రభాకర్ రెడ్డి బయోలాజికల్ సైన్స్ జెడ్పీహెచ్‌ఎస్ బాలురు మహదేవపూర్, జి.శ్రీనివాస్ యస్ఏ భౌతిక శాస్త్రం భూపాలపల్లి, ఓ.భాగ్యమ్మ సోషల్ జెడ్పీహెచ్‌ఎస్ చెల్పూర్, పి.శ్రీనివాస్ ఎస్ఏ ఇంగ్లీష్ జెడ్పీహెచ్‌ఎస్ గణపురం, బి.రాజేందర్ ఎస్ఏ హిందీ జెడ్పీహెచ్‌ఎస్ చెల్పూర్, టి.వెంకన్న ఎస్ఏ సోషల్ జెడ్పీహెచ్‌ఎస్ మొగుళ్లపల్లి, పి.సమ్మయ్య ఎస్ఏ సోషల్ జెడ్పీహెచ్‌ఎస్ కాటారం, జె.రాజయ్య ఎస్ఏ ఇంగ్లీష్ జెడ్పీహెచ్‌ఎస్ రుద్రారం, ఎం.వెంకటేశ్వర్లు ఎస్ఏ సోషల్ ఎంపియుఎస్ పలిమెల. కస్తూరిభా పాఠశాలలు.. జి.జయ వసంత లక్ష్మీ స్పెషల్ ఆఫీసర్ కేజీబివి భూపాలపల్లి. ఆదర్శ పాఠశాలలు సిహెచ్ ప్రసన్ కుమార్ టిజిటి ఇంగ్లీష్ మోడల్ స్కూల్ చిట్యాల, టి.శ్రీనివాస్ పిజిటి గణితం మోడల్ స్కూల్ కొరికిశాల, వ్యాయమ ఉపాధ్యాయుల విభాగం ఎస్.సాంభమూర్తి పిఈటీ జెడ్పీహెచ్‌ఎస్ నైన్‌పాక, జి.ప్రతాప్ జెడ్పీహెచ్‌ఎస్ రేపాక. భాష పండితుల విభాగం.. పి.అశోక్ కుమార్ భాషా పండితులు తెలుగు జెడ్‌పిహెచ్‌ఎస్ వల్లెంకుంట. ఎస్‌జిటి విభాగము వి.హనుమంతు ఎంపిపి ఎస్ ఏలేటి రామయ్యపల్లి, ఆర్.శ్రీనివాస్ ఎంపిపిఎస్ ఫకీర్‌గడ్డ, ఎండి నసీరుద్దీన్ ఎంపిపిఎస్ నర్సింగాపూర్, పి.కోటేశ్వర్లు ఎస్‌జిటి ఎంపిపిఎస్ అంబట్‌పల్లి, బి.సదానందం ఎంపిపిఎస్ మొట్లపల్లి, పి.శ్రీనివాస్ రెడ్డి ఎంపిపిఎస్ మద్దపల్లి, బి.సురేష్ బాబు ఎంపిపిఎస్ కోనరావుపేట, ఏ.చక్రపాణి ఎంపిపిఎస్ కోనరావుపేట, కే.రవి ఎంపిపిఎస్ బుద్ధారం, ఆర్.భాస్కర్ ఎంపిపిఎస్ గణపురం, బి.వేణుగోపాల్ ఎంపిపిఎస్ దుబ్యాల, ఎన్.రమాదేవి ఎంపిపిఎస్ కుందూరుపల్లి, జి.పాపయ్య ఎంపిపిఎస్ చెంచుపల్లి, ఎస్ చిరంజీవి ఎంపిపిఎస్ వెంకట్రావుపల్లి(సి), సతీష్ కుమార్ ఎంపిపిఎస్ చిన్నతూండ్ల. ప్రయివేటు పాఠశాల విభాగము సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి కరస్పాండెంట్ గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్ మహదేవపూర్, సీన్ జోస్ కరస్పాండెంట్ మాంటిసోరి హై స్కూల్ భూపాలపల్లి, వి.సుబాష్ చంద్రబోస్ కరస్పాండెంట్ ఎస్ఎస్సీఎం స్కూల్ సూరారం, పి.శంకర్ కరస్పాండెంట్ ప్రోబెల్ మోడల్ హై స్కూల్ గణపురం, జి.సతీష్ కరస్పాండెంట్ శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ ఒడితెల, విఆర్ రామచంద్రా రెడ్డి కరస్పాండెంట్ శ్రీ సాయి శాతవాహన స్కూల్ మహాముత్తారం, ఎం.హరీష్ కుమార్ కరస్పాండెంట్ శాంతినికేతన్ హైస్కూల్ టేకుమట్లలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2022 జాబితాలో పేర్కొన్నట్లు జిల్లా విద్యాధికారి ప్రకటనలో వెల్లడించారు.

## గణనాధునికి 170 రకాల నైవేద్యాల సమర్పణ

**వరంగల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**



వరంగల్ పట్టణంలోని పెరుకవాడలోని శాంతినగర్ కేవిఎస్ రెసిడెన్సిలో 170 రకాల నైవేద్యాలను విగ్నేశ్వరునికి సమర్పించి భక్తి శ్రద్దలతో పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. కాగా లంబోదరుడు భోజన ప్రియుడు తన ఇష్టరీతిలో 170 రకాల నేవేద్యాలను సమర్పించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆటపాటలతో పిల్లల కేరింతల నడుమ ఉత్సవాలను నిర్వహిస్తూ భక్తి బావాన్ని చాటుతున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, భక్తులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని, సన్మార్గంలో ప్రయాణించాలని విఘ్నేశ్వరుడు విఘ్నాలను తొలగించాలని వేడుకున్నారు.

# బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

## జిల్లాలో బిజెపి నాయకులు అడుగు పెట్టాలి

### పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే



**కురవి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన తర్వాతనే జిల్లాలో బిజెపి నాయకులు అడుగు పెట్టాలని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం మండలంలోని రాజోలు, కురవి గ్రామాల్లో ఆసరా ఫెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం కురవిలో ఒక ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాట్లాడుతూ మండలంలోని 2,112 ఆసరా ఫించన్లు మంజూరు చేశారని వారికి గుర్తింపు కార్డులను అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, సర్పంచ్ నూతక్కి పద్మా నర్సింహారావు, షేక్ మస్తాన్, ఎంపీటీసి చిన్నం భాస్కర్, ఎంపీపి గుగులోతు పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టికెట్ విషయంలో సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటా

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్, టీఆర్ఎస్‌పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు పనిచేస్తానని స్థానిక ఎమ్మెల్యే టి.రాజయ్య తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యేరాజయ్య మాట్లాడారు. కేసీఆర్ సర్వేలో తనకు 96శాతం వచ్చి రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉన్నానని తెలిపారు. తాను గతంలో రైతుసంక్షేమ యాత్రలు చేశానన్నారు. దళిత సాధికారత కొరకు వేయికోట్లు కేటాయించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దళిత సమస్యలు తెలుసుకోవడం కోసం పదిరోజులు దళిత వాడల్లో నిద్ర చేయడం జరిగిందన్నారు. ఎనిమిదేళ్ల నుంచి కేసీఆర్ ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టినా అందరికంటే ముందుగా ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మంజూరు చేయించానన్నారు. దళితబంధు నియోజకవర్గంలో 250కుటుంబాలకు ఒక్కరి చొప్పున 86గ్రామాల వరకు వందమందికి ఇచ్చానని ఈవిషయంలో సీఎం తనను మెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ ప్రధాని అయితే ప్రతీ ఇంటికి నీళ్లు, రైతుబంధు, దళితబంధు పథకాలు దేశమంతటా వస్తాయన్నారు. హుజురాబాద్‌లో 25వేల కుటుంబాలకు దళితబంధు ఇచ్చారని, ఇక్కడ కూడా అందరికి దళితబంధు ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని, ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తానని తెలిపారు. 16,17,18తేదీలలోజాతీయ సమైక్యత దినాలుగా జరుపుకుంటున్నామని అణిగిమనిగి ఉన్నవారు టీఆర్ఎస్‌పార్టీ నాది అనుకునేవారు విధిగా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. సొంతపార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే క్షమించేది లేదన్నారు. 75గజాలు ఉండి ఇండ్లులేని వారికి ప్రభుత్వశాఖ వారు సర్వేచేసి జాబితా తయారు చేస్తారని, నియోజకవర్గానికి 3వేల ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. బీజేపీ వారు చేస్తున్న పాదయాత్రతో ఉచితాలను తీసివేయాలని కేసీఆర్ పథకాలను ఉచితాలుగా విషప్రచారం చేస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల అప్పు చాలా ఉందని ఆ తరువాత మనరాష్ట్రం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ విషయంలో సీఎం కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలియచేశారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాటికొండ సురేష్‌కుమార్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, కుడా అడ్వైయిజరి మాజీ కమిటీ సభ్యులు ఆకుల కుమార్, డైరెక్టర్లు రాజన్‌బాబు, రంగు హరీష్, మడ్లపల్లి సునీత, ఉడుగుల భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

# చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికే చిత్రలేఖన పోటీలు



**జనగామ టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడాని మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియచేయాలని జనగామ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రష్మి అన్నారు.గ్రీన్ జనగామ, పుల్లయ్య కళానిలయం వారు సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన చిత్రలేఖన పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రష్మి, గ్రీన్‌జనగామ గౌరవ అధ్యక్షుడు నాగబండి నర్సింహారావు హాజరయ్యారు. ఈసందర్భంగా రష్మి మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి, మన సంస్కృతి సాంప్రదాయాలు, మన పండుగల విశిష్టతలు తెలియచేయడానికి ఇంతచక్కటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. నాగబండి నర్సింహ్మారావు మాట్లాడుతూ సెలవుదినం అయినప్పటికీ చిన్నారులు ఉత్సాహంగా ఈ చిత్రలేఖన పోటీలలో పాల్గొనడం అభినందనీయమని, మీరు వేసే చిత్రం సమాజాన్ని ఆలోచింపచేసేదిగా సమాజానికి ఒక చక్కటి మేసేజ్ ఇచ్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు. వాసవీ గెలాక్సీ క్లబ్ అధ్యక్షుడు గందెవేణు, వాసవి హోంఫుడ్స్ వారుసంయుక్తంగా బహుమతులు అందచేయడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమం నిర్వహించిన గ్రీన్‌జనగామ అధ్యక్షుడు కాసాల సంతోష్‌కుమార్‌ను పుల్లయ్య కళానిలయం ట్రస్టు అధ్యక్షుడు ప్రసాద్, జనగామ జిల్లా డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ రష్మి, గ్రీన్‌జనగామ గౌరవ అధ్యక్షుడు నాగబడి నర్సింహ్మారావు, వాసవి హోంఫుడ్స్ అధినేత చందా సతీష్, బొగ్గారపుశ్రీనివాస్, నాగబండి సరిత, గుండా శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

# విద్యార్థులు భవిష్యత్తుపై ఆలోచన చేయాలి

**డోర్నకల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై ఆలోచన చేసి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఉపసర్పంచ్ నీలం కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని బూర్గంపాడు గ్రామంలో వినయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని మండపం వద్ద గ్రామానికి చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు ఇతర సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని పూజించినట్లే చదువు నేర్పిన గురువుతో పాటు తల్లిదండ్రులను కూడా పూజించి చెడుమార్గాల వైపు చూడకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# వరంగల్ వార్త



# వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి

## మిల్స్‌కాలని ఇన్స్‌పెక్టర్ ముస్కశ్రీనివాస్



**వరంగల్ క్రైమ్ ఆగష్టు4 ప్రభాతవార్త:** నగరంలో వాహనాలు నడిపేక్రమంలో వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని మిల్స్‌కాలని ఇన్స్‌పెక్టర్ ముస్కశ్రీనివాస్ అన్నారు. ఆదివారం వరంగల్ మిల్స్‌కాలని పోలీస్ స్టేషన్ పరిదిలో వాహనాల తనికీలు స్టేషన్ ఎస్సై సాంబయ్య ఆద్వర్యంలో తనికీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా సీఐ మాట్లీడుతూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపేటప్పుడు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు.

ట్రాఫిక్ నియమాలకు అనుకూలంగా వాహనాలు నడపాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవంచరాదని, సెల్ ఫోన్లు మాట్లాడకూడదని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. సరైన ధృవపత్రాలు, హెల్మెట్ లేని వాహనదారులకు ఫెనాల్టీలు విదంచి కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రిపల్ డ్రైవంగ్ కు దూరంగా ఉండాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వకూడదని మైనర్ పిల్లలు బైక్ నడిపి పట్టుబడితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అపరాదరుసుం వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డా. అజ్మీర్ ప్రహ్లాద్ విస్తృత పర్యటన



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వర్యులు అజ్మీర చందులాల్ తనయుడు, ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా గోవిందరావుపేట మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామంలోగల బాధావత్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు.

అనంతరం పస్ర గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులైన కొర్రా శివరామ్ భార్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిరుగు ప్రయాణ నేపథ్యంలో చల్వాయి గ్రామానికి చెందిన గింజపల్లి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ఆ కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి భూరెడ్డి మధు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు శ్రీనివాసరావు, పేరబోయిన రమేష్,తెరాస మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు గింజపల్లి వెంకట్రావు, శ్యామ్, రంజిత్, రాజు, మచ్చాపూర్ గ్రామానికి చెందిన తదితర టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీపీఐ బహిరంగసభకు వెళ్లిన శ్రేణులు

**జఫర్‌గఢ్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలం నుంచి భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ తలపెట్టిన రాష్ట్ర




మూడవ మహాసభల సూచకంగా జరుగు ఛలో శంషాబాద్ బహిరంగసభకు నాయకులు, సభ్యులు, సానుభూతిపరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ మాటా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నీచరాజకీయాలు చేస్తుందన్నారు. కులమత రాజకీయాలు చేస్తూ కేంద్ర మంత్రులు సైతం రేషన్‌షాపుల దగ్గరికివెళ్లి ప్రధానమంత్రి ఫోటోలు పెట్టాలని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ విధానాలపై రానున్న రోజుల్లో జరిగే ప్రజా ఉద్యమాల్లో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి, రడపాక సత్తయ్య, రడపాక యాదగిరి, మంద బుచ్చయ్య, అబ్బారబోయిన ముసలయ్య, రడపాక ఎల్లయ్య,యాదయ్య, బాబు పాల్గొన్నారు.

# నీటితొట్టిలో పడి గ్రామీణ వైద్యుడు మృతి

**దేవరుప్పుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పెండం సురేష్ (38) అనే వ్యక్తి ఆదివారం తెల్లవారుజామున వారి ఇంటి వెనుకాల ఉన్న నీటితొట్టిలో నీళ్ల తీసుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతిచెందాడు. మృతుడికి భార్య సరిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**– మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం:**

సీతారాంపురం గ్రామానికిచెందిన గ్రామీణ వైద్యుడు పెండెం సురేష్ మృతిచెందగా ఆయన భౌతికకాయాన్ని మండల, గ్రామీణ వైద్యులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయనకుటుంబ సభ్యులకు రూ.6వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పసునూరి నారాయణ, ఏల యాదగిరి, మేకపోతుల వెంకటేశ్వర్లు, గుండుసుధాకర్, తీగల సత్యనారాయణ వెంకటయ్య, వాసు, చారి, ఏలేందర్, శ్రీశైలం, కొమురయ్య, యాదగిరి, సతీష్, రామచందర్, చక్రపాణి, పాల్గొన్నారు.

# గుండ్ల గడ్డలో ఉచిత వైద్యశిబిరం

**జనగామ టౌన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
జనగామ పట్టణంలోని 28వ వార్డులో ఆదివారం ఉదయం ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ సమద్ తెలిపారు. ఈసందర్భంగా వార్డులోని కమ్యునిటి హాల్ సమీపంలో షైన్ హోమియోపతి క్లినిక్ వారిచే డాక్టర్ రంగు ప్రత్యూష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని కౌన్సిలర్ సమద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వార్డులోని పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం సమద్ మాట్లాడుతూ వార్డులో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిన షైన్ హోమియోపతి క్లినిక్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.



# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా పోగుల సారంగపాణి

**స్టేషన్‌ఘన్‌పూర్,సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఆదివారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా చాగల్లు గ్రామ సర్పంచ్ పోగుల సారంగపాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండలపూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వివిధ గ్రామ సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఉపాధ్యక్షులుగా విశ్వనాథపురం గ్రామసర్పంచ్ అనుమాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పాముసూరు గ్రామసర్పంచ్ కోతిరేణుకరాములు, సహాయ కార్యదర్శిగా మీదికొండ సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ యాదగిరి, కోశాధికారిగా అక్కపెల్లి గూడెం సర్పంచ్ కడుదుల జ్యోతినర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తానేదార్‌పల్లి సర్పంచ్ గాదె చంద్రయ్య, రంగరాయగూడెం సర్పంచ్ మోదంపల్లిఅనూష, రాఘవాపూర్ సర్పంచ్ కందుల శ్రీలత, సముద్రాల సర్పంచ్ గుండె విమల, కోమటిగూడెం సర్పంచ్ గూడెల్లి అశోక్, నమిలిగొండ సర్పంచ్ డ్యాగల ఉప్పస్వామి, చంద్రుతండా సర్పంచ్‌భూక్యరాజు తదితరులు నియమితులయ్యారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీ బూర్ల లతశంకర్, జఫర్‌గడ్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎడ్ల వెంకన్న, జిల్లా నాయకులు నీల గట్టయ్య, చిన్ని, పాల్గొన్నారు.



# అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న

**కొడకండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలంలోని నర్సింగపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామపంచాయతీవద్ద గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించిన టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. అనంతరం ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్ దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డి.శ్రీలత సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్,వార్డుసభ్యులు ఎన్.ఏళ్లగౌడ్, గ్రామయూత్ అధ్యక్షుడు ముత్యం యాకన్న, మధు, శ్రీకాంత్, సురేష్, గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయ్, మహేష్, శ్రీకాంత్, సాయి, అనిల్, శ్రావణ, నవీన్, గ్రామ ప్రజలు రాములు, మహేష్, సంపత్, అశోక్ పాల్గొన్నారు.



# దివ్యాంగుల సేవాసమితి నియోజకవర్గ కమిటీ ఎన్నిక

**పాలకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం మండలకేంద్రంలో దివ్యాంగుల సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సేవాసమితి, మహిళవిభాగం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రావుల సత్యనారాయణ, అధ్య క్షుడిగా అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మంద ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా జి.శ్రీను, సహాయ కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా భీకు, ప్రచార కార్యదర్శిగా శంకర్, కార్యవర్గ సభ్యులుగా యాకయ్య మధులను ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. అదేవిధంగా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా మంగమ్మ,ఉపాధ్యక్షురాలుగా జి.రేణుక, ప్రధానకార్యదర్శిగా కె.మంజుల, సహాయ కార్యదర్శిగా జి.శోభ, కోశాధికారిగా రజిత, ప్రచార కార్యదర్శిగా మౌళాభీలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా సంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని దివ్యాంగుల సమస్యల కోసం తనవంతు పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. తమ నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






# ఆదర్శ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**బచ్చన్నపేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆదర్శ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మాట్లాడిన ఆదర్శ ఆటో యూనియన్ సభ్యులు ప్రత్యేక ప్రధాన చౌరస్తాలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని భక్తులు వేలసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, కేటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్, అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది, ముదిరాజ్‌సంఘం నాయకులు గిరబోయిన బాలసిద్దులు హాజరయ్యారు. ఆదర్శ ఆటోయూనియన్ అధ్యక్షుడు బొలుగుల లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు సిరిపాటి అరుణ్‌కుమార్, పెనిమిల్లి వెంకన్న, సందెల లక్ష్మణ్, పస్తం ఐలయ్య, సభ్యులు తవిటి భాస్కర్, గౌటె గణేష్, ఎద్దురమేష్, ఎండి.ఫాజిల్, గుంటిపల్లి శ్రీనివాస్, పడిగెల సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ ఐటీ అండ్‌సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్‌గా పెద్దగోనిరాజు

**దేవరుప్పుల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దమడూరు గ్రామానికిచెందిన పెద్దగోని రాజును బీజేపీ పార్టీ జనగామ జిల్లా ఐటీ అండ్ సోషల్ మీడియా సెల్ కన్వీనర్‌గా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నియామక పత్రాన్ని రాజుకు అందించారు. గతంలో ఏబీవీపీ, బీజెవైఎంలో పనిచేసిన అనుభవం, భీజేపీ సోషల్‌మీడియాలో రాజు చురుగ్గా పనిచేసి రాష్ట్ర, జిల్లాస్థాయిలో పలువురి నాయకుల ప్రశంసలు పొందాడన్నారు. నూతనంగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి, సోషల్‌మీడియా సెల్ రాష్ట్ర కన్వీనర్ ఏర్పుల వెంకటరమణ, సోషల్‌మీడియా భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి దండుశ్రీనివాస్‌కి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్‌గౌడ్‌కి, రాష్ట్ర, జిల్లా బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బడి మరమ్మతు పనుల్లో నాణ్యతకు తిలోకదకాలు..!

**-విద్యార్థుల భవితవ్యంపై ఆదమరుస్తున్న వైనం**

**-టిఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు**

*కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా మన ఊరు - మన బడికి సంబంధించిన నిధుల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్టర్ మరమ్మతు పనులను నాసిరకంగా చేపట్టి విద్యార్థుల భవితవ్యంపై చెలగాటం ఆడుతున్నారని టిఆర్ఎస్ యూత్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు ఆరోపించారు. ఈసందర్భంగా పాఠశాలలో చేపట్టిన మరమ్మతు పనులను క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం, కేసిఆర్ సర్కార్ దేశంలో ఎక్కడా లేని విద్యా వ్యవస్థను రూపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడుల్లోనే విద్యను అభ్యసించాలనే సదుద్దేశ్యంతో మన ఊరు - మన బడి అనే పథకంతో రాష్ట్రంలోని బడులకు మరమ్మతు పనుల చేపట్టి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చేపట్టిందని అన్నారు. కానీ ధన్వాడలోని ప్రభుత్వ పాఠశాలలో అందుకు భిన్నంగా సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టినట్లు ఆరోపించారు. పాఠశాల భవనం మొత్తం ఏమాత్రం నాణ్యత లేకుండా ఎలక్ట్రీకల్ వైరింగ్ పనులు చేపట్టి బిల్లులు దండుకున్నారని ఆరోపించారు. ఈవిషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని అడుగగా ఎన్నిసార్లు చెప్పినా కానీ మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని సదరు కాంట్రాక్టర్ బెదిరింపులకు గురి చేశాడని చెప్పినట్లు భూపెల్లి రాజు ఆరోపించారు. పాఠశాలను ఆనుకొని ఆరు ఫీట్ల సింకును ఏర్పాటు చేసినట్లు దీంతో విద్యార్థులు జారిపడితే ఎలాగని ఏఈని అడిగితే వారు కూడా నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.



# కాటారం వార్త

## గ్రంధాలయ చైర్మన్‌గా బుర్ర రమేష్

*భూపాలపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ కమిటీ అధ్యక్షునిగా బుర్ర రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓను హైదరాబద్‌లోని తమ నివాసంలో బుర్ర రమేష్‌కి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా బుర్ర రమేష్ నియమితులైన సందర్భంగా వారికి గండ్ర దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఎమ్మార్‌లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

*మల్హార్‌రావు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్లలో ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ ప్రాజెక్టులో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణపతి పూజతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ఆపరేషన్ డిప్యూటీ హెడ్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సిపిఆర్ఓ వెంకట్, పలువురు ప్రజాప్రతినిధులు, ఓసిపి కార్మికులు పాల్గొన్నారు.

## రేపు మహదేవపూర్‌లో దివ్యాంగుల శిభిరం

**-ఎంపిపి రాణిబాయి-రామారావు**

*మహదేవపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



పాత తాలుకా కేంద్రమైన మహదేవపూర్‌లో రేపు దివ్యాంగుల శిభిరం నిర్వహిస్తామని, కావున అర్హులైన దివ్యాంగులు ఈసదవకాశాన్ని వినియోగిచుకోవాలని ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు ప్రకటనలో పేర్కొన్నారు. మహదేవపూర్ మండల పరిషత్ కాంప్లెక్స్‌లో నిర్వహించే దివ్యాంగుల శిభిరంలో మహదేవపూర్, కాటారం, పలిమెల, మల్హార్‌రావు మరియు మహాముత్తారం మండలాలకు చెందిన వారు పాల్గొని కృత్రిమ అవయవాలు పొందాలని ఎంపిపి రాణిబాయి-రామారావు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, అలీం అండ్ కో వారి సహకారంతో దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు, చేతులు, ట్రై సైకిల్‌లు, విల్ ఛైర్‌లు అందజేస్తారని, సదరం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు వెంట తీసుకురావాలని ఎంపిపి ప్రకటనలో పేర్కొన్నారు.

## యామన్‌పల్లిలో వాహన తనిఖీలు..

*మహాముత్తారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



మండలంలోని యామన్‌పల్లి ప్రధాన కూడలిలలో ఆదివారం మహాముత్తారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన రహదారి గుండా వచ్చి పోయే వాహనాలను నిలువరించి క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. ఇటీవల మావోయిస్టుల కదలికలు ఉన్న నేపథ్యంలో అటవీ మండలాల్లో పోలీసులు జల్లెడ పడుతున్నారు. కాగా యామన్‌పల్లి కూడలిలలో వాహన తనిఖీలను చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా ఈతనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ఇద్దరిపై పోలీసులు తనిఖీలు చేశారు. ఈతనిఖీల్లో కానిస్టేబుల్ మసుక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేరేంట్స్ కమిటీ అధ్యక్షుడిగా సంగి రవి

*చిట్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళశాల నూతన కమిటీని ప్రిన్సిపల్ గోల్కోండ భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామానికి చెందిన సంగి రవి ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ భిక్షపతి తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కనుమరుగుల స్రవంతి, కోశాధికారిగా ముగుల రాజు, మహిళా ప్రతినిధులుగా ఇరుముల శ్రీదేవి, ఆరేపల్లి తిరుమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు.



పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీలను ఉత్తమ విద్యా ర్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## హామీల మేరకు విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

**-విఆర్ఏలు బైక్ ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం**

*కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



విఆర్ఏల కాటారం శిభిరం నుండి మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్దకు బైక్ ర్యాలీతో వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. తమకు కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించి ఇస్తామన్న హామీలు రెండేండ్లు గడిచినప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. కేసిఆర్‌కు కనువిప్పు కల్గి విఆర్ఏలకు న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించి విఆర్ఏల జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ భక్తు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, నాయకులు రాజేషం, సంపత్, వెంకటయ్య, అజయ్, వెంకటేష్, సురేష్, రాకేష్, శ్రీకళ, కళ, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

## విఆర్ఏలు ప్రాణాలు పోతున్నా పట్టదా..?

**-మరణించిన విఆర్ఏలకు నివాళులర్పించిన విఆర్ఏల జాక్**

*మల్హార్‌రావు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

పే స్కేల్ జీఓ అమలుకై గత నలభై రెండు రోజుల పాటు విఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక ధీక్షలు చేస్తూ మనోవేధనకు గురై బొరబోయిన అశోక్, బొజ్జం వీరస్వామిలు మృతి చెందడం బాధకరమని విఆర్ఏల జాక్ జిల్లా కన్వీనర్ ఏనుగు రాజబాబు అన్నారు. ఆదివారం మండలకేంద్రమైన తాడిచర్లలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట 42వ రోజు నిరవధిక ధీక్షలో భాగంగా వారు మాట్లాడుతూ..ఇకనైనా ప్రభుత్వం గుర్తించి పే స్కేల్ జీఓను వెంటనే విడుదల చేయాలని, పదోన్నతులు, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన విఆర్ఏలకు ఘనంగా నివాళులర్పించారు. ఈనిరసనలో విఆర్ఏల జాక్ మండల సెక్రటరీ నార మధూకర్, విఆర్ఏలు స్వర్ణలత, కుమార్, వెంకటలక్ష్మీ, మహర్షి, అంకమ్మ, రాజేష్, సారమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.






# నేడు ఆసరా ఫించన్‌ల పంపిణీ

*కాటారం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నేడు ఉదయం 11గంటలకు మండల పరిధిలోని 24గ్రామ పంచాయతీలలో మంజూరు చేయబడిన ఆసరీ ఫించన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆదివారం ప్రకనటలో పేర్కొన్నారు. ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరౌతున్నట్లు తెలిపారు. కావున ఇట్టి ఆసరా ఫించన్‌ల పంపిణీ కార్యక్రమానికి మండల పరిధిలోని ఎంపిటీసీలు, సర్పంచ్‌లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బెస్ట్ టీచర్‌గా సుబాష్ చంద్రబోస్ ఎంపిక

*మహదేవపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోని శ్రీ శివచంద్ర విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ సుబాష్ చంద్రబోస్ బెస్ట్ టీచర్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. 16సంవత్సరాలుగా మహదేవపూర్ మండలంలోని విద్యార్థులను ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేరడానికి కృషి చేసిన సుబాష్‌కు అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు అభినందించారు.

# మానవ సంబంధాలను బలపర్చేందుకు ఉత్సావాలు దోహదపడాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



మానవ సంబంధాలను బలపర్చేందుకు ఉత్సవాలు దోహదపడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని నెహ్రూ బస్తీ, రామాటాకీస్ ఏరియా, మేదరబస్తీ, లెనిన్ నగర్, న్యూ గొల్లగూడెం, కూలీలైన్, బూడిగడ్డ తదితర ప్రాంతాల్లో గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మంటపాలను ఆయన సందర్శించారు. పూజలు చేశారు. ఈకార్యక్రమంలో నేరెళ్ల శ్రీనివాస్, బాను వెంకట్, అశోక్, దాసరి శ్రీను, లింగేష్, రజిని కుమార్, బాజోజు రవి, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# శాకాంబర అవతారంలో స్వామివారు

*పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలోని వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయంలో శాకాంబర అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ మహిళా సభ్యులు చలువాది రాజ్యలక్ష్మీ, కొప్పరపు నాగ, బచ్చు హరీష, ఆడెపు భువన, చిరునోముల నాగ, వసుమతి నిర్మల, ఆంగుళూరి కల్పన, కల్యాణి, దీప్తి, సౌజన్య, కోలాటం శ్రీలక్ష్మీ, వారణాసి ధనలక్ష్మీ, గుబ్బ దుర్గ, ఇందిరా, మణి, సుష్మ, సంక రమాదేవి, చలువాది ప్రకాష్, బచ్చు శ్రీనివాస్, దాసరి రాము, డోగుపర్తి సతీష్, తాటికొండ సురేష్‌లు పాల్గొన్నారు.

# మండలంలో 1100 మంది లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ

## - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

*చుంచుపల్లి, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరించే వాడే నిజమైన నాయకుడని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్‌కేనగర్ పంచాయతీలోని కమ్మకల్యాణ మంటపంలో మండలంలోని 18 పంచాయతీల్లో నూతనంగా మంజూరైన సుమారు 1100 మందికి పింఛన్లు కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు సాయం చేసే ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రభుత్వం అని, ప్రజల కష్టాలు తెలుసుకొని కన్నీళ్లు తుడిచే వాడే నిజమైన నాయకుడని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేసేవాడే అసలైన సిసలైన నాయకుడని, కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్‌శాంతి, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఈవో బాబురావు, ఎంపీటీసీలు కూసన వీరభద్రం, భూక్యా రుక్మిణి, బోడా శారద, అచ్చా నాగమణి, ఆర్తీ మక్కడ్, ముక్తి సరస్వతి, పరమేష్, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.



# సేవాలాల్ సేన ఆవిర్భావ సభకు తరలి రావాలి

*పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



సేవాలాల్ సేన 8వ ఆవిర్భావ సభకు అత్యధికంగా తరలి రావాలని మండల అధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్ అన్నారు. మండలంలోని తోగ్గూడెం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఆయన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను నాయక్, లాల్‌సింగ్, జర్పుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

*పాల్వంచ, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*



లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ పాల్వంచ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాసరావు, సతీమణి విజయకుమారి జన్మదినం సందర్భంగా పాల్వంచలోని గుడిపాడు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. చాట్ల శ్రీనివాసరావు, లయన్ ఆరుద్ర సత్యనారాయణ, ఇంటూరి రవి, పుట్టా నాగేశ్వరరావు, పోట్రు సతీష్, లయన్ కత్తి శ్రీను, బ్రహ్మాచారీ, ఆరెం ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలన తెలిపారు. ప్రజలు వారి సమస్యకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## - టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 4 - ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుగుణంగా సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్‌రాథోడ్ అన్నారు. జిల్లా యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 ఫిబ్రవరిలో పీఎఫ్‌ఆర్‌డీఏ చట్టం మారిందని, అయినప్పటికీ సీపీఎస్ విధానం ఎడాప్ట్ చేసుకోవాలా లేదా అనే విచక్షణ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, కానీ కొత్త రాష్ట్రం తెలంగాణలో పాత పెన్షన్ కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా 2014లో సీపీఎస్‌ని అమలు జరుపుతామంటూ పీఎఫ్‌ఆర్‌డీఏతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. ఇది తెలంగాణలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు భారగంగా ప్రాణసంకటంగా మారిందని, 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసినటువంటి ఉద్యోగికి ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం ఇవ్వకపోవడం అనేది చాలా బాధాకరమని, కానీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసినటువంటి ఒక ఎమ్మెల్యే, ఎంపీలకు మాత్రం జీవితాంతం ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, ఈ వివక్ష సరైంది కాదని, ఉపాధ్యాయులుగా తాము భావిస్తున్నామని అన్నారు.



# ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**రాష్ట్ర నేతలు మల్లారెడ్డి, కవిత**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

దసరా సెలవులలో ఉపాధ్యాయుల బదిలీలతో పాటు పదోన్నతులు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేతలు మల్లారెడ్డి, కవిత డిమాండు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంచాలంటే, విషయ నిపుణుల కొరత తీర్చడానికి పదోన్నతులు కల్పించాలని ఏర్పడిన ఖాళీలను నియామకాల ద్వారా భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగం పట్ల కనీస బాధ్యతను వ్యవహరించకుండా ప్రభుత్వ పాఠశాలలను నీరు కార్చే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికి 2018లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకపోవటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేని యెడల దశల వారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఉపాధ్యాయ దీక్షలకుసిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, పిడిఎస్‌యు నాయకులు మధు, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు దార్ల శివరాజ్‌మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్లాష్ట రమేష్, పూజారి లక్ష్మయ్య, రాచకొండ ఉపేందర్, హరి, సురేష్, రవి, రఫి, ప్రసాద్, తిరుపతితో పాటు యాకూబ్, కృష్ణమూర్తి, సోమవరపు ఐలయ్య, చీకటి ఉపేందర్, ఎస్. గోవర్ధన్, ఉప్పలయ్య, ఉపేందర్ రెడ్డి, విద్యాసాగర్, అనిత, మంజుభార్గవి, రెహ్మాన్, రాజు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## భక్తి శ్రద్ధల నడుమ వినాయకుడికి పూజలు

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వినాయక ఉత్సవ కమిటీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు భక్తి శ్రద్ధల నడుమ పూజలు నిర్వహించారు. దానిలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని సమర్థత పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని జయ్యారం గ్రామంలో కొమురం భీం యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నేడు గ్రామంలోని వినాయకుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు పచ్చిపాల ఉమేష్ తెలిపారు.



## అధికార పార్టీ ఆగడాలను సాగనివ్వం

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

ఇటీవల కాలంలో మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు ప్రాంతంలో అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇకనుండి అలాంటివి చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు డా॥ మురళీ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని బేతోలు ప్రాంతానికి చెందిన టీఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు, వార్డు కౌన్సిలర్లు భూక్యా సునీత రవి, తాళ్లపల్లి జగన్, నాయకులు చలమల్ల నారాయణ, కోడి శ్రీనివాస్, సలీం, ప్రసాద్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో పూజలందుకుంటున్న గణనాధులు

*మహబూబాబాద్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ప్రతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ భక్తులు నిత్యం గణేష్ మండపాల వద్ద నిర్వహించే పూజా కార్యక్రమాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే ఆదివారం జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీ 26వ వార్డు కౌన్సిలర్ డౌలాగర్ స్వాతి శంకర్ లింగం, గణేష్ ఉత్సవాల్లో భాగంగా చిలుక నిర్మల సత్యనారాయణ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు చిలుక రాము, మహేష్, గంధశిరి శ్రీకాంత్, పొడగంటి వెంకటేష్, శ్రీనివాస్, వంశీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరానగర్ కాలనీలో**

జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో గణేష్ ఉత్సవాలలో భాగంగా వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదరబోయిన యాకయ్య, మార్నేని కిరణ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*కురవి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బూతు స్థాయి నుండి బిజెపి పార్టీ ఎదిగేందుకు కృషి చేయాలని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శాలువాతో సత్కరించి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్, రైతు భీమా, ఫించన్, మరిన్ని పథకాలను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే తమ పథకాలను పేరు మార్చి ప్రచారం చేస్తుందన్నారు. మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్, ఖమ్మం ఎంపీ స్థానాలకు తాను ఇన్‌చార్జిగా ఉన్నానని రానున్న రోజుల్లో కేంద్రం అమలు చేస్తున్న పలు పథకాలను బూతు స్థాయి గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో ప్రచారం చేసి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు, జిల్లా నాయకులు కొణతం పెంటయ్య, బుడిగె బద్రసేన గౌడ్, జాటోత్ వీరన్న, వాంకుడోతు సుమన్, నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రామచంద్రరావు, జాటోత్ హుస్సేన్ నాయక్, కట్ట సుధాకర్ రెడ్డి, వి. రాజవర్ధన్ రెడ్డి, గుగులోతు లక్ష్మణ్ నాయక్, మహేష్ గౌడ్, మధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఓబిసి మండలాధ్యక్షులుగా ఐలయ్య

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

గత 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్న మండలంలోని వివిస్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పుణ్యపూర్తి ఐలయ్యను ఓబిసి మండలా ధ్యక్షునిగా నియమించినట్లు ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జాతీయ వైస్ చైర్మన్ తేజావాత్ బెల్లయ్య నాయక్, జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, దేవరం ప్రకాశ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## పట్టణ కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులుగా వీరభద్రం గౌడ్

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

పట్టణ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓబిసి అధ్యక్షులుగా మున్సిపల్ పరిధిలోని జగ్జీవన్‌రావ్ కాలనీకి చెందిన లింగాల వీరభద్రం గౌడ్‌ను ఎన్నుకోవడం జరిగిందని ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత 15 సం॥లుగా కాంగ్రెస్ పార్టీలో పట్టణ సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న వీరభద్రం గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పట్టణ ఓబిసి అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. అనంతరం వీరభద్రం గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



## అన్నిదానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**- సిఐ సాగర్**

*మరిపెడ, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:*

అన్నిదానాల్లోకెల్లా అన్నదానం మిన్న సిఐ సాగర్ అన్నారు. ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద యలగందుల ధనలక్ష్మి, ఉపేందర్ దంపతులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహా పుణ్యమన్నారు. పద్మశాలి సంఘం వారు ఐక్యతగా ఉండి ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం సభ్యులు వి. శ్రీనివాస్, లింగయ్య, డి. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వీరాసా ్వమి, ఉపేందర్, సతీష్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.





## బాలాజీనగర్ గణనాథునికి కుంకుమార్చన

*జనగామ కల్చరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక



మండపంలో మహిళలు కుంకుమార్చనతో పూజలు నిర్వహించారు. ఆదివారం బాలాజీనగర్‌లోని వినాయకమండపంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గణనాయకునికి ప్రత్యేకమైన నైవేద్యాలు సమర్పించి భక్తులకు అందించారు. ఈకార్యక్రమంలో వినాయకమండప నిర్వాహక కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

*జఫర్‌గడ్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:*
జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన ఇల్లందుల



సారయ్య తల్లి కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి అందచేశారు. ఈసందర్భంగా కొమురమ్మ దశదినకర్మ పురస్కరించుకుని సర్పంచ్ కుమార్ 50కిలోల బియ్యంను అందచేశారు.

## దబ్బగట్ల జీవితమంతా చైతన్యం కోసమే

*ములుగు టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*
దబ్బగట్ల నర్సింగరావు రెండవ వర్ధంతి కార్యక్రమానికి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు చింత కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దబ్బగట్ల నర్సింగరావు జీవితమంతా ఆదివాసీ ప్రజల కోసం వారి హక్కులు, చట్టాల అమలు కోసం ఆదివాసీ ప్రజానీకాన్ని చైతన్యవంతం చేశారని అన్నారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వ్యవస్థాపకులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు చైతన్య పరుస్తూ వన్ బై సెవన్టీ చట్టంతో పాటు, ఐదవ షెడ్యూల్ అమలు చేయాలని ఉద్యమాన్ని కొనసాగించారని కొనియాడారు. దబ్బగట్ల నర్సింగరావు విగ్రహాన్ని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని రెండవ వర్ధంతి సందర్భంగా ఆదివాసీ సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. ములుగు జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు మంకిడి రవి దబ్బగట్ల నర్సింగరావు విగ్రహాన్ని ఇస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జాక్ చైర్మన్ ముంజాల భిక్షపతి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొట్ల కార్తీక్, ములుగు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొల్లగట్టు సంజీవ, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, నాయి బ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్న మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త*
మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షలు 40వ రోజుకు చేరుకోగా 1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా శాపూర్ మహేందర్ మాట్లాడుతూ వెంటనే




మల్లంపల్లి మండలాన్ని ప్రకటించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ స్వార్ధ రాజకీయాలను మానుకుని, ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని లేని పక్షంలో చరిత్ర హీనులుగా మిగిలి పోతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ రవి, కందకంట్ల రమేష్, ల్యాద సాంబరావు, జయాకర్, మార్త రవి, సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, డాక్టర్ రవిబాబు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, కందగట్ల ప్రదీప్, కర్ణాకర్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వర్ రావు, భాషబోయిన సురేష్, తాళ్లపెల్లి సాంబన్న, కొంగరి నరేందర్, కొంగరి పైడి, లద్దునూరి రాజశేఖర్, మంద చింటు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :*
మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో శ్రీ సత్యసాయి సంచార వైద్య సేవలలో భాగంగ ఆదివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అకింత్ (ఐఏఎస్) ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులు మరియు ఐటీడీఏ పరిధిలోని పలు పాఠశాలలోని సుమారు 210 మంది విద్యార్థినీ, విద్యార్థులకు వైద్యులు దంత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు, టూత్ బ్రెష్‌లు, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల భూపాల్‌పల్లి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి మరియు డాక్టర్ అరుణ్ ఎండీఎస్, డాక్టర్ ప్రజ్ఞ ఎండీఎస్, డా. కేఆర్. నాగజ్యోతి బీడీఎస్, సాయి బాబా ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు బచ్చు సత్యనారాయణ, సుదర్శన స్వామి, బచ్చు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## జడ్పీటీసి కుటుంబాన్ని పరామర్శ : ఎంపి కవిత

*నెల్లికుదురు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*
మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన స్థానిక జడ్పిటీసి మేకపోతుల



శ్రీనివాస్‌రెడ్డి తాత మేకపోతుల చంద్రారెడ్డి మృతిచెందారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా తెరాస అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత మృతుడు చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్ళర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపితోపాటు అలేరు గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీవేణి, వావిలాల సర్పంచ్ శ్రీనివాస్, తెరాస నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌పాష, నలా ్లని ప్రవీణ్‌రావు, అసిఫ్ అలీ, బోడ లక్ష్మన్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు సర్పంచ్ అంత్యక్రియలు

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*
గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఒకరు చనిపోగా సర్పంచ్ రమేష



నాయక్ ఆధ్వర్యంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. గూడూరులో ఒంటరిగా నివాసం ఉంటున్న కక్కెర్ల ఎల్లమ్మ ఆదివారం మృతి చెందింది. కాగా ఆమె గురించి పట్టించుకునేవారు ఎవరు లేకపోవడంతో సర్పంచే స్వయంగా ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకొచ్చారు. తన స్వంత ఖర్చుతో హిందూ స్మశాన వాటికలో ఎల్లమ్మ మృతదేహాన్ని ఖననం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాసమల్ల యాకయ్యతో పాటు గాదె సాగర్, చంటి స్వామి, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## పేదవారికి అండగా మదద్ ఫౌండేషన్ సంస్థ

*జనగామ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:*
జనగామ జిల్లాకేంద్రంలో మదద్ ఫౌండేషన్ సంస్థను స్థాపించడం జరిగిందని ఫౌండేషన్ నిర్వాహకులు షకీల్, ఇక్బాల్, సిరాజ్, యాకూబ్, అజర్, గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ మున్సిపల్ కౌన్సిలర్ సమద్, మున్సిపల కోఆప్షన్ సభ్యుడు మసి ఉర్ రహమాన్, న్యాయవాది జమాల్‌షరీఫ్, రియల్టర్ నూరుద్దీన్, ముస్లిం యువ జన అధ్యక్షులు అన్వర్, గౌస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం జనగామ జిల్లాలో ఉన్న పేద ప్రజలకు ఉచితంగా సహాయం అందించడం, పేద వితంతు స్త్రీలకు చేయూత, పేదవిద్యార్థులకు చదువుకొరకు సహాయం, పేద ఆడబిడ్డ పెళ్లిళ్లు చేయడం, పేద వృద్దులకు వైద్యసహాయం అందించడం లాంటి పనులతో ఫౌండేషన్ ముందుకుసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తాజ్, అజర్, యాకూబ్, అర్షద్, అజీమ్, రహీం, ఖాదర్, షరీఫ్, మతిన్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుల తీరుతో తీరని రైతుల కష్టాలు

6న రైతుల సమస్యలపై ధర్నా: ఎఐకెఎంఎస్

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతుల కష్టాలు ఎప్పటికీ తీరని పరిస్థితి నెలకొని ఉందని, ఒక వైపు కరవు, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, పురుగుల మందులు, అధిక వడ్డీల భాధలతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, పుల్లన్నలు ఆరోపించారు. మండలంలోని నాయకపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేటు అప్పుల కొరకు తమ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతూ గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డున పడుతున్న దుస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. మరోవైపు రాష్ట్రంలో హరితహారం పేరుతో ఆదివాసీ గిరిజన రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములను బలవంతంగా ఆక్రమిస్తున్నారన్నారు. పంట చేలను ధ్వంసం చేస్తూ, రైతులపై దాడులకు పాల్పడుతున్న అటవీ అధికారుల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఇటీవల బయ్యారం మండలం పందిపంపుల, మిర్యాలపెంట, గూడూరు మండలం బొల్లెపల్లి ప్రాంతాలలో పోడు రైతులు సాగు చేసుకుంటున్న పంటలను అటవీ అధికారులు ధ్వంసం చేసారని ఆరోపించారు. పంటలను పాడు చేస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని, పోడు రైతులందరికీ రైతుబంధు, బీమా వర్తింపజేయాలని, ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు ఇవ్వాలని, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలని, నకిలీ ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రైతు సమస్యలపై ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఈనెల 6న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ నాయకులు టేకుమట్ల సమ్మయ్య, జగత్‌రెడ్డి, వర్రె వెంకన్న, దొంతోజు ఉపేంద్రచారి, శ్రీను, మల్లేషం, పాల్గొన్నారు.



## ఆదివాసీల అభివృద్దే లక్ష్యంగా మోడీ పాలన

### కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

ఆదివాసీ తెగల అభివృద్దే లక్ష్యంగా దేశంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పని చేస్తున్నారని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ స్పష్టం చేసారు. పార్లమెంట ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆరోజు రాత్రి గూడూరు మండలానికి మంత్రి వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ పాలనలో దేశంలో గత 60 సంవత్సరాలలో జరగని అభివృద్ది ఈ ఎనిమిది సంవత్సరాలలో సాధించడం జరిగిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో గతంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఏనాడు కూడా ఆదివాసీల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. పిఎం మోడీ పార్లమెంటులోకి అడుగుపెట్టిన మరు క్షణం నుండి ఆదివాసీల అభివృద్ది అంశాలనే వల్లిస్తున్నాడన్నారు. పార్లమెంటులో బిర్సా ముండా చిత్రపటాన్ని పెట్టిన ఘనత మోడీకే దక్కిందన్నారు. ఒక ఆదివాసీ మహిళను భారత అత్యున్నత స్థానమైన అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టిన ఘనత కూడా పిఎం మోడీదేనని, ఆదివాసీ సమాజం గర్వంగా తలెత్తుకునే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని విధాలుగా ఆటంకాలు కలిగించాలని చూసినా, యుపిఎ భాగస్వామ్య పక్షాలు ఆరోపణల వర్షం కురిపించినా లెక్క చేయకుండా ద్రౌపదిముర్మును రాష్ట్రపతిని చేయడంలో పిఎం మోడీ కృతకృత్యులయ్యారన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపికి అధికారం కట్టబెడితే ఇక్కడ కూడా ఆదివాసీల అభివృద్దికి పెద్దపీట వేయడం జరుగుతుందని, వారు సాగు చేసుకుంటున్న భూములన్నింటికీ పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుపేద, బడుగు, బలహీన వర్గాల పట్ల రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్‌బెడ్‌రూంల మంజూరు హామీని విస్మరించిందన్నారు. కేంద్రం ద్వారా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో తెలియకుండా చేస్తున్నదని, ఆయుష్మాన్ భారత్, ఫసల్‌బీమా యోజన వంటి పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావుతో పాటు నాయకులు యాప సీతయ్య, రాజవర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాచకొండ కొమురయ్య, మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద గొడవలకు అవకాశం ఇవ్వద్దు

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద నిర్వాహకులు ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వవద్దని, ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని గూడూరు సిఐ యాసిన్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో నాయక్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకలలో భాగంగా అక్కడ చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో సిఐ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యపానం సేవించి మండపాల వద్దకు వచ్చి వెకిలి వేషాలు, అసభ్యకర నృత్యాలు చేయవద్దన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. మైకుల శబ్దాలు అధికంగా పెట్టి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని, ఎవరికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని సూచించారు. అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకొని భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులతో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘ నేతకు అవార్డు

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులు ప్రధానం చేస్తుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం మహబూబాబాద్ జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులలో గూడూరు మండలం నుండి శ్రీనివాస్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అవకాశం లభించింది. గూడూరు పాఠశాలలో 2015 నుండి పని చేస్తున్న శ్రీనివాస్ రాష్ట్రస్థాయిలో నిష్ఠ కార్యక్రమంలో ఎస్ఆర్‌పిగా, తొలిమెట్టు కార్యక్రమంలో డిఆర్‌పిగా, స్కూల్ కాంప్లెక్స్ ఎంఆర్‌పిగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. కాగా 2022 జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా తాను ఎంపిక కావడం పట్ల బత్తుల శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేసారు.






## విఆర్ఎల మృతికి ప్రభుత్వమే భాధ్యత వహించాలి

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెలో పాల్గొన్న విఆర్ఎల మృతికి ప్రభుత్వమే నైతిక భాధ్యత వహించాలని వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ డిమాండ్ చేసారు. గూడూరులోని తహసీల్ కార్యాలయం ముందు విఆర్ఎలు కొనసాగిస్తున్న రిలేదీక్షల శిబిరం వద్ద ఆదివారం ఆయన మాట్లాడారు. మృతి చెందిన విఆర్ఎల ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. గత 42 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తుండడంతో మనస్తాపానికి గురైన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామ విఆర్ఎ అశోక్ ఉరివేసుకొని మృతి చెందాడని, అదే విధంగా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి విఆర్ఎ బొజ్జవీరస్వామి ఆవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందాడని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్లు తెరిచి విఆర్ఎలకు పేస్కేలు వర్తింపచేస్తూ జిఒలు జారీ చేయాలని, అర్హులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన

*గూడూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నఎల్లాపురం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ప్రాధాన్యత గురించి లబ్దిదారులకు వివరించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషక దినాన్ని నిర్వహించారు. ఈమేరకు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్య బాలబాలికలకు పోషకాహారం తీసుకోవడం వల్ల ఒనగూరే లాభాలను వివరించారు. పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలను, పిండి వంటలను, కాయగూరలు, ఆకుకూరలను కేంద్రంలో ప్రదర్శించారు. పోషకాహారలోపం ఉన్న వారితో పాటు గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలునాయక్, అంగన్‌వాడీ టీచర్లు సునిత, యాకలక్ష్మి, శ్రీలత, శౌరి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## త్వరలో వరంగల్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు

### చీఫ్ విప్ వినయ్ భాస్కర్



**ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:**
గత కొంతకాలంగా గ్రేటర్ వరంగల్ జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల కోరికను త్వరలో తమ ప్రభుత్వం తీర్చబోతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ధాన్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం(టియూడబ్ల్యూజే) హన్మకొండ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో లేని విధంగా తమ ప్రభుత్వం వేలాది రూపాయలు వెచ్చిస్తూ మీడియాతో ఫ్రెండ్లీ సంబంధాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టుల వైద్య పథకాన్ని పటిష్టంగా అమలయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను అందించడం జరిగిందని, రాభోవు రోజుల్లో మిగిలిన అన్ని ప్రాంతాల్లో ఇంటి స్థలాల సమస్యను ప్రభుత్వం పరిష్కరించనుందని ఆయన తెలిపారు. ఈ సభకు గౌరవ అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్‌అలీ మాట్లాడుతూ దాదాపు 65 యేండ్ల సుధీర్గ చరిత్ర, పోరాటాలు, త్యాగాల కలయికే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి గాడిపల్లి మధుగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట రమణ, గడ్డం రాజిరెడ్డి, విద్యాసాగర్, రాష్ట్రదాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ అయిలు రమేషన, హన్మకొండ జిల్లా కార్యదర్శి కంకణాల సంతోషన, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్‌రావు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కిక్కిరిసిన ప్రెస్‌క్లబ్....**

ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన హన్మకొండ జిల్లా మహాసభకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావావడంతో సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది. జిల్లా పరిధిలోని హన్మకొండ, పరకాల నియోజకవర్గాలతో పాటు మరో మూడు మండలాల నుండి దాదాపు 200 మంది జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా ఈ సభకు హాజరవ్వడం విశేషం.

## ఎమ్‌ఏ పాజిద్‌కు ఆర్కిటెక్చర్ జాతీయస్థాయి అవార్డ్

**వరంగల్ ఆగష్టు4 ప్రభాతవార్త:**



గ్రేటర్ వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ ఆర్కిటెక్చర్ ఎంఏ సాజిద్ జాతీయ స్థాయి ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్నారు. సామాజిక దృక్పదం ఉన్న ఆయన సాజిద్ అసోసియేట్ పేరుతో సంస్థను నిర్వహిస్తున్న అతను ఆవార్డుకోసం దరకాస్తు చేసుకున్నారు. రెండు దశల్లోని ఇంటర్వ్యూల్లో పాల్గొని దేశవ్యాప్తంగా జరిగిన ఎంపికలో అవార్డ్‌ను దక్కించుకున్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బిగిన్ ఆఫ్ తాజివేస్ట్ డిజైన్స్ అండ్ స్టోరీస్ సహాకారంతో నేషనల్ ఆర్కిటెక్చర్ ఇంటీరియల్ ఎక్సలెన్స్ అవార్డ్..22 వచ్చిందన్నారు. బెంగులూర్‌లో తాజ్ వెస్ట్ ఐదు నక్షత్రాల హోటల్లో నిర్వహించిన కన్సల్టెన్స్ ఇంప్లిమెంట్ విభాగంలో వ్యక్తిగతంగా ఎక్సలెన్స్ అవార్డ్ ప్రముక ఆర్కిటెక్చర్ డా.ఆనంద్ గోపాల్‌నాయక్ కవిజైన్ గ్రాండ్ ప్రమోటర్ తాన్విభట్ చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంధర్బంగా బిల్డర్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆర్కటెక్చర్లు ప్రత్యే అభినందనలు తెలియజేశారు.

## వైద్య రంగానికి మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### ఆయుష్మాన్ భారత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**దంతాలపల్లి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**
కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా మరింత సేవలను విస్తరింపచేయాలని కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి సహకార మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల పట్ల కోవిడ్, వ్యాక్సినేషన్ ప్రక్రియను సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సేవలు ఆయుష్మాన్ భారత్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఇలాంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కోవిడ్ ఇబ్బందికరమైన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదురొ ్కని అదుపులోకి తీసుకురావడం జరిగిందని, ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. ఈ తనిఖీలో మంత్రి వెంట జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, తొర్రూరు డివిజినల్ అధికారి రమేష్, వైద్యులు వేద కిరణ్, తహశీల్దార్ కిషోర్ కుమార్, వైద్య సిబ్బంది, బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు, నాయకులు చీకటి మహేష్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

### గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కేంద్ర మంత్రి



**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల సహకార మంత్రి బిఎల్ వర్మ అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్యాల ప్రభుత్వ బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను మంత్రి సందర్శించి వివిధ తరగతుల విద్యార్థులతో విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంపై విద్యార్థులకు పట్టు ఉండాలని కష్టపడి చదివి మంచి విద్యతో పాటు ఉన్నతమైన సంస్కారాన్ని నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాల ఆవరణలో ఉన్న వంటశాల, డైనింగ్ హాలు, మరుగుదొడ్లతో పాటు పాఠశాల గదులను పరిశీలించారు. విద్యార్థులకు శుభ్రతతో కూడిన ఆహారంతో పాటు పలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మరుగుదొడ్లను విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఇటీవల జిల్లాలో జరిగిన వజ్రోత్సవాలలో కోకో పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. మంత్రి వెంట గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్య, ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్ నాగభవాని, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, వసతి గృహ వార్డెన్ మోహన్ నాయక్, బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## మా భూమిని వదిలేయ్యండి..

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
డివిజన్‌కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్ద 271సర్వే నంబర్ గల 12ఎకరాల భూమిని తమకు వదిలేయాలని బాధితులు చింత జాషువా, చింత దానియల్, వినోద, చింత జాకోబ్ కోరారు. చేపల మార్కెట్ నిర్మాణానికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా నేడు భూమి పూజ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు ఆదివారం పల్లగుట్ట క్రాస్‌వద్ద ఐదు గుంటల స్థలంలో రెవెన్యూ అధికారులు స్థలాన్ని చదును చేస్తున్న క్రమంలో బాధితులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు చింత జాషువా, డానియల్ మాట్లాడుతూ 1962లో సదరుసర్వే నంబరులో గల 12ఎకరాల భూమిని తమ తండ్రులకు, తాతలకు అప్పటి ప్రభుత్వం పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు చేపల మార్కెట్ నిర్మాణం పేరుతో రెవెన్యూ అధికారులు ఆర్డీవో, తహసీల్దార్ దౌర్జన్యంగా తమ భూమిలో చేపల మార్కెట్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సదరు భూమికి చెందిన పట్టేదారుపాసుపుస్తకం ఉందని, ఈ భూమిపై 50కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. కావున అధికారులు తమ భూమిని వదిలేసి వేరేచోట చేపల మార్కెట్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. లేని పక్షంలో తమ భూమివద్ద దీక్షా చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి బాధితులకు నచ్చచెప్పారు.





## ఆటోమెటిక్ స్టార్టర్‌లను తొలగించాలి

### మెరుగైన విద్యుత్‌కు కెపాసిటర్‌లు బిగించుకోండి

### ఛీఫ్ జనరల్ మేనేజర్ బి.బి సింగ్

**వెంకటాపూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
మోటర్లకు బిగించుకున్న ఆటోమెటిక్ స్టార్టర్‌లను తొలగించాలని ఛీఫ్ జనరల్ మేనేజర్ బి.బి సింగ్ రైతులకు సూచించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ ఫీడర్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఎల్టి ఫీజులు (అల్యూమినియం కాకుండా టిండ్ కాపర్ ) మార్చారు. ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలగించి కెపాసిటర్ బిగించుకోవాలని తెలిపారు. రైతుల ఎవరైనా ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకొని టూ కెవిఆర్ కెపాసిటర్‌ను బిగించుకోవాలని తెలిపారు. కెపాసిటర్ల వలన రైతులకు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను వాడుటకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ట్రాన్స్‌పార్మర్ కాలిపోకుండా రైతులకు ఎల్లప్ప్పుడు ఉపయోగపడేలా ఉంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఈఈ మర్రెడ్డి, ఏడిఈ సంధ్య, ఏఈ పూర్ణచందర్, వెంకటాపూర్ ఏఈ ఎం. సురేష్, లైన్‌మెన్ వేణు, జెఎల్‌ఎం రాజు, ఆన్ మ్యాన్డ్ రాజు, రైతులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో రాహుల్‌గాంధీ సభకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
రాహుల్‌గాంధీ అధ్యక్షతన నిర్వహించిన మెహంగాహి పర్ హల్లాబోల్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో రాంలీలా మైదాన్ వద్ద ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ ప్రభుత్వంలో పెరిగిన అధిక ధరలకు నిరసనగా యువత నిరుద్యోగ సమస్యలపై జరిగే బహిరంగ సభకు పెరిగిన నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్ వంటగ్యాసు ధరలకు నిరసనగా ఢిల్లీలో రామ్‌లీలా మైదానానికి బీజేపీ ప్రభుత్వ వైఖరిపై వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొమ్మూరిప్రతాప్‌రెడ్డి వందమంది జనగామ నియోజకవర్గ కార్యకర్తలతో ర్యాలీగా నిరసనకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కొమ్మూర ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన ్నప్పుడు సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రానున్న రోజుల్లో సామాన్య ప్రజలకు మంచిరోజులు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు గాదె మోహన్‌రెడ్డి, జిల్లెల్ల సిద్దారెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, బచ్చన్నపేట నాయకులు నల్లగోని బాలకిషన్, వగలబోయిన యాదగిరి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, శ్రీధర్, కళ్యాణం ప్రవీణ్, బానోతు అజయ్, కొమ్మూరి యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

